RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



18 ఏప్రిల్ 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:273

# ఈడి కార్యాలయం ముందు టీపీసీసీ ధర్నా లో మీనాక్షి నటరాజన్...

# ఏఐసిసి రాష్ట్ర ఇన్ ఛార్జ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్









హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి

***Ed* ధర్నా**

**మీనాక్షి నటరాజన్... ఏఐసిసి రాష్ట్ర ఇన్ ఛార్జ్**

పార్లిమెంట్ సాక్షిగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలో బీజేపీ ని ఓడగొట్టడానికి వస్తున్నామని రాహుల్ గాంధీ - మోడీ కి చెప్పారు.

అప్పటి నుండే నోటీసు ఇస్తూ కక్ష రాజకీయాలు చేస్తుంది మోడీ సర్కార్.

ఈ రోజు మన దేశం లో ఆందోళన పరిస్థితి నెలకొంది.

భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం కలుగుతుంది.

కుంభమేళా లో కుల వివక్ష చూపించారు.

హిందూ రాష్ట్రం లో పేద గుడిసెలో ఉండే పేద ప్రజలను డంపింగ్ యార్డ్, చెత్త వేసేదగ్గర వేస్తారు.

ఆ సమయం లో వారు హిందవుల అని కూడా చూడరు.

పేద ప్రజల పక్షాన కేంద్ర ప్రభుత్వాని నిలదీస్తే ఈడీ కేసు లు, విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు.

దేశం లోనే తెలంగాణ రాష్ట్రం లో కులగణ, ఎస్సి వర్గీకరణ చేసింది

ఇదే దేశం మొత్తం జరుగలని రాహుల్ గాంధీ కోరుతున్నారు.

మన ముందున్న మొదటి లక్ష్యం న్యాయం కోసం పోరాటం చేయడమే.

పైసల లావాదేవీలే జరుగలేదు అలాంటప్పుడు మని లండరింగ్ ఎలా జరుగుతుంది.

సంస్థ యొక్క బైలాస్ లోనే ఉంది లావాదేవీలు జరుపవద్దని..

నాన్ ప్రాఫిట్ సంస్థ నేషనల్ హెరల్డ్..

ఇలాంటి పరిస్థితులు గతం లో కూడా ఉండే..

అప్పుడు ఇందిరా గాంధీ గారు పోరాటం చేశారు.

ఇప్పుడు మన వంతు....

ట్రంప్ నిర్ణయల పై మోడీ ఎందుకు మాట్లాడం లేదు.

మోడీ కి ట్రంప్ స్నేహితుడే కదా..

మరి ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు.

ధనికుడికైనా , పేద వడికైనా ఓటు విలువ ఒక్కటే..

సామజిక న్యాయం అందరికి అందాలంటే కొత్త నినాదం తో ముందుకు వెళ్ళాలి.

అదే కాంగ్రెస్ పార్టీ ని, రాహుల్ గాంధీ ని ప్రధాని చేసే వరకు మన పోరాటం కొనసాగించాలి.

దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుందో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన సోనియా గాంధీ,రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్నప్పుడు బీజేపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది

కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని వేధింపులకు గురి చేయడం ద్వారా ఆధైర్యపరిచే ప్రయత్నం చేస్తుంది నరేంద్ర మోదీ,అమిత్ షా కాంగ్రెస్ పార్టీ చరిత్ర దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించి దేశ ఐక్యత సమగ్రత కోసం ఏ విధంగా పాటు పడ్డారో తెలిసిన ప్రతి భారత పౌరుడు గాంధీ కుటుంబానికి అండగా ఉంటున్నారు

గాంధీ కుటుంబం ఈ దేశం కోసం అనేక రకాల త్యాగాలు చేసింది

ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి ఒకవేళ అవినీతి కి పాల్పడి ఉంటే వాళ్లు ఎక్కడ ఉంటుందే నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా భారత దేశ ఆస్తి ఆధాని అంబానీ కి అప్పగిస్తుంటే దానిని వ్యతిరేకించే రాహుల్ గాంధీ పై మోదీ కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు

తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనడం కంటే కేసీఆర్ ప్రతిపాదన మేరకు బీజేపీ అధ్యక్షుడు అయినా కిషన్ రెడ్డి చట్టాల గురించి మాట్లాడుతున్నారు

ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది

మీరు మాకు నేర్పే అవసరం లేదు

మేము విచారణకు అడ్డుకుంటలేము విచారణకు మా నాయకులు హాజరవుతున్నారు

మీరు చేస్తున్న వేధింపులు దేశ ప్రజలకు చెప్పడానికి ధర్నాలు జరుగుతున్నాయి

Brs ప్రతిపాదించిన అద్యక్షుడు %ఎతీం% పార్టీ ఇద్దరు ట్యూనింగ్ చేసుకొని రాష్ట్ర కార్యక్రమాలను ఎలా అడ్డుకుంటున్నారో ..దేశంలో కూడా రాహుల్ గాంధీ గారిని అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు

ఇది ముమ్మాటికి జరగదు.. దేశ వ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి

మోడీ జోడి ఈడి మోడీ బీజేపీ అనుబంధ సంస్థలుగా పని చేస్తున్నాయి


వారి మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసిన చర్యలు ఉండవు

అనేక అవినీతికారులు బీజేపీ లో కలుస్తూ ప్రియాంక గాంధీ గారు చెప్పినట్టు వాషింగ్ మెషీన్ లో వేసినట్టు పునీతులు అవుతున్నారు

బీజేపీ చేస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా గాంధీ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ అండగా ఉంటుంది..

## ఈ నెలాఖరులోగా 'ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నూరుశాతం పూర్తి అయ్యేలా చూడాలి

**ఓపెన్ ప్లాట్ తో పాటు లే ఔట్ ల వెరిఫికేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలీ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్య కార్యదర్శి దాన కిషోర్**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిహైదరాబాద్ 17, ఏప్రిల్ 2025: ఎల్?ఆర్?ఎస్? దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి ఈ నెల 30 లోగా వంద శాతం పురోగతి సాధించాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ జిల్లా కలెక్టర్లకు , మున్సిపల్ కమిషనర్ల కు సూచించారు.

గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ , %ఱుబూ% దేవేందర్ రెడ్డి తో కలిసి ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు, మున్సిపల్ కమిషనర్ లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఎల్?ఆర్?ఎస్? ప్రక్రియలో భాగంగా తక్కువ ప్రొసిడింగ్ లు జారీ చేసిన జిల్లా కలెక్టర్లతో ముఖ్య కార్యదర్శి మాట్లాడారు.

అదేవిధంగా ఎక్కువ ప్రొసీడింగులు జారీచేసిన జిల్లా కలెక్టర్లు తాము అనుసరిస్తున్న వ్యూహాలను అడిగి తెలుసుకున్నారు.

ఎల్?ఆర్?ఎస్? ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులు అందరికీ ప్రొసిడింగ్ జనరేట్ వేగంగా చేయాలన్నారు.

ఓపెన్ ప్లాట్ల తో పోల్చుకుంటే లే అవుట్ ల వెరిఫికేషన్ ఆశించిన వేగంగా జరగడం లేదని ముఖ్య కార్యదర్శి తెలిపారు.

ఓపెన్ ప్లాట్ తో పాటు లే ఔట్ ల వెరిఫికేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలనీ కలెక్టర్ లు, కమిషనర్ లకు సూచించారు.

బల్క్ అప్లికేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఎల్?ఆర్?ఎస్? వల్ల కలిగే ప్రయోజనాలను దరఖాస్తుదారులకు తెలిసేలా ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, ఫ్లెక్సీ ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లకు ఆయన సూచించారు

ఇప్పటికీ ఫీజు చెల్లించని దరఖాస్తుదారులకు మళ్ళీ ఫోన్ చేసి ఏప్రిల్ 30 లోగా ఫీజులు చెల్లించేలా చూడాలని ఆదేశించారు.

తెలంగాణలో రూ.1000 కోట్ల ఒప్పందం

పెట్టుబడులకు జపాన్ కంపెనీ ఓకే! :సీఎం రేవంత్ రెడ్డి వార్తా 2 లో

## నారా చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలిపిన హాజీ షేక్ హసన్ బాష



రాష్ట్ర హజ్ కమిటి ఛైర్మన్ గా నియమించడంపట్ల హాజి షేక్ హసన్ బాష ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి ధన్యవాదాలు తెలిపారు. హజ్ కమిటి ఛైర్మన్ గా నియమించినందుకు గౌరవప్రదంగా ముఖ్యమంత్రివర్యులను కలిశారు. గురువారం రోజు సెక్రటరి ఆఫీసులో సీఎంను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... హజ్ కమిటి ఛైర్మన్ గా బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలన్నారు. మీరు సక్రమంగా బాధ్యతలు నిర్వహిస్తారని మాకు మీ మీద నమ్మకం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసినవారికి తప్పక న్యాయం జరుగుతుందని చెప్పారు. పార్టీలో సుదీర్ఘ కాలంగా మీరు పనిచేసిన గుర్తింపుకు ఫలితంగా మీకు ఒక మంచి పదవి ఇచ్చాము అని తెలిపారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసిన మీకు సముచిత స్థానం కల్పించామన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి తెలుగుదేశం పార్టీకి కీర్తి ప్రతిష్టలు పెంచుతానని హాజీ హసన్ బాష అన్నారు. ప్రతియేట హజ్ యాత్రకు సోదర సోదరీమణులు అధికసంఖ్యలో సౌదీ అరేబియాకు వెళ్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకునేందుకు తనవంతు కృషి చేస్తానని హసన్ బాష అన్నారు. ముస్లింల భవిష్యత్తుకు చంద్రబాబు సువర్ణ అవకాశాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడైన మంత్రి లోకేష్ మరియు మంత్రి పవన్ కల్యాణ్ కి హాజీ హసన్ బాష ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాబలం

18 ఏప్రిల్ 2025 శుక్రవారం

# ప్రపంచ శాంతికి ట్రంప్ తూట్లు?

డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచం ఒక అనూహ్యమైన ఉద్రిక్తతలోకి నెట్టబడింది. ఆయన ఆడంబరమైన ప్రకటనలు, దూకుడైన విధాన ప్రతిపాదనలు, సాంప్రదాయేతర దౌత్యపరమైన చర్యలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర స్పందనలను రేకెత్తించాయి. ఇరాన్‌పై, దాని అణుఆయుధ కార్యక్రమం కారణంగా బాంబుల వర్షం కురిపిస్తామని బెదిరించడం నుండి, రష్యాపై భారీ సుంకాలతో హెచ్చరించడం, గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేయాలని ప్రతిపాదించడం,గాజా వంటి సంఘర్షణ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చాలని సూచించడం వరకు– ట్రంప్ రెండవ పదవీకాలం ప్రపంచ స్థిరత్వాన్ని సవాలు చేసే ఉద్విగ్న ప్రకటనలతో ప్రారంభమైంది. ఈ పరిణామాలతో దేశాలు జీర్ణించుకుంటున్న సమయంలో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ట్రంప్ బెదిరింపులు శత్రుదేశాలకు మాత్రమే పరిమితం కాదు. దీర్ఘకాల స్నేహిత దేశాలు కూడా ఆయన ఆర్థిక ఆగ్రహానికి గురవుతున్నాయి. రష్యాను ఎదుర్కోవడంలో నాటో వ్యూహాత్మక ప్రాముఖ్యత, చైనాకు ప్రతిబంధకంగా భారత్ పాత్రను దృష్టిలో ఉంచుకుంటే ఈ చర్య విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. ఎక్స్‌లోని పోస్టులు ఈ విషయంపై అవిశ్వాసం, ఆందోళనలను ప్రతిబింబిస్తున్నాయి. వినియోగదారులు 'రష్యాతో సరిహద్దు కారణంగా పోలాండ్‌ను లేదా చైనాతో సరిహద్దు కారణంగా భారత్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ అభిప్రాయాలు ఊహాజనితమైనప్పటికీ ట్రంప్ లావాదేవీ దృక్పథం పట్ల పెరుగుతున్న అసౌకర్యాన్ని సూచిస్తున్నాయి. ట్రంప్ ఎప్పుడు ఏం మాట్లాడతాడో, ఏం చేస్తాడో ఊహకు అందకుండా ఉంది. మంగోలియా గురించి ఇటువంటి చర్చలలో ప్రస్తావన, తక్కువ ప్రాముఖ్యత కలిగినప్పటికీ, ఒకే రకమైన భద్రతా తర్కాన్ని అన్నిటికీ వర్తింపజేయడం అసంగతతను హైలైట్ చేస్తుంది. రష్యా చైనాల మధ్య ఉన్న మంగోలియా తటస్థతను కాపాడుతూ వచ్చింది. అలాగే యుఎస్ జోక్యాన్ని సమర్థించే వ్యూహాత్మక ప్రాముఖ్యత కనపడటం లేదు. అయినప్పటికీ, ట్రంప్ ప్రకటనలు ఇటువంటి ఊహాగానాలకు ఆజ్యం పోస్తున్నాయి. గతం నుండి స్నేహంగా ఉన్న దేశాలతో కూడా విశ్వాసాన్ని క్షీణింపజేస్తూ, ఇతర దేశాలన్నీ ఆయన భౌగోళిక రాజకీయ ఆటలో పపెట్‌గా మారతామని భయపడుతున్నాయి. ఈ బెదిరింపుల తాకిడిలో, ఐక్యరాష్ట్ర సమితి భద్రతా మండలి తన శక్తిని కోల్పోయి, నిశ్శబ్దంగా ఉంది. దానికి ఉన్న ఆర్థిక వనరులను ట్రంప్ కట్ చేశారు. డిసెంబర్ 5, 2024న అట్లాంటిక్ కౌన్సిల్ హెచ్చరించిన ప్రకారం, ట్రంప్ చర్యలు అమెరికా ప్రపంచ నాయకత్వం నుండి వైదొలగడాన్ని సూచించవచ్చు. ఈ ఆందోళన 2025 లో ఆయన విధానాలు వెల్లడవుతున్న కొద్దీ మరింత తీవ్రమైంది. రష్యా, చైనా వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్యదేశాలు, ట్రంప్ చర్యలు పాశ్చాత్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నప్పుడు ఆయనను ఖండించడానికి అవి తమ శక్తిని చూపించలేని దీనస్థితికి అవి చేరుకున్నాయి. ఉక్రెయిన్‌కు యుఎస్ సహాయాన్ని నిలిపివేయడాన్ని 'శాంతి వైపు ఒక అడుగు'గా మార్చి 4న 'ది గార్డియన్' లో ప్రశంసించింది. ట్రంప్ నాయకత్వంలో యుఎస్, మరొక వీటో శక్తికలిగిన సభ్యుదేశం, స్వీయ–నియంత్రణ చేసుకునే అవకాశం లేదు. ఫ్రాన్స్, యుకెలను నాటోలో అమెరికా సైనిక సహాయంపై ఆధారపడే ఏకైక శాశ్వత సభ్య దేశాలుగా వదిలివేసింది.

ఈ స్తబ్ధత విమర్శలను రేకెత్తించింది. మార్చి 2న 'ది కన్వర్సేషన్' పేర్కొన్న ప్రకారం, ట్రంప్ ప్రవర్తన ఐక్యరాజ్య సమితి సెక్యూరిటీ కౌన్సిల్ విశ్వసనీయతను అమెరికా క్షీణింపజేస్తోంది. చైనా, భారత్, రష్యా, కెనడా, యూరోపియన్ దేశాలు, ఇరాన్, లెబనాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు అమెరికాను ఒంటరిగా చేసి హాని చేయగలవా అనే ప్రశ్న ఆకర్షణీయమైనది? సంక్లిష్టమైనది కూడా! ఈ దేశాలు సమష్టిగా గణనీయమైన ఆర్థిక, సైనిక, దౌత్యపరమైన శక్తిని కలిగి ఉన్నాయి. డిసెంబర్ 5, 2024 ఫైనాన్షియల్ టైమ్స్ ఇంటర్వ్యూలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే పేర్కొన్నట్టు చైనా రష్యా మధ్య పెరుగుతున్న స్నేహ, సమన్వయం, ఇరాన్, ఉత్తర కొరియాతో బలపడి ఒక శక్తివంతమైన బ్లాక్‌ను ఏర్పర్చే అవకాశం ఉంది. చైనాతో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ భారత్ సంప్రదాయేతర సంఘీభావ చరిత్రను కలిగి ఉంది. సుంకాల ఒత్తిడితో యుఎస్ నుండి దూరమవవచ్చు. ట్రంప్ బెదిరింపులతో కలవరపడిన నాటో దేశాలు, మార్చి 4న ది గార్డియన్ ప్రకారం, ఇయు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఎ 800 బిలియన్ రక్షణ బడ్జెట్‌ను ప్రతిపాదించడంతో స్వాతంత్ర్యం వైపు అడుగులు వేస్తున్నాయి. అయినప్పటికీ, ఐక్యత సాధ్యం కావడం కష్టంగా ఉంది. మార్చి 3న 'టైమ్' సూచించిన ప్రకారం, యుఎస్‌తో సన్నిహిత పొరుగు, ఆర్థిక భాగస్వామిగా ఉన్న కెనడా వ్యాపార స్థిరత్వాన్ని ప్రాధాన్యతగా చేసుకుని వ్యతిరేకతకు నాయకత్వం వహించే అవకాశం లేదు. లెబనాన్, అంతర్గత సంఘర్షణలలో చిక్కుకుని, అమెరికాను సమర్థవంతంగా సవాలు చేసే సామర్థ్యం లేకుండా ఉంది. ఉత్తర కొరియా ఒంటరితనం దాని ప్రభావాన్ని రెచ్చగొట్టడం వరకే పరిమితం చేస్తుంది.

ఎక్స్‌లో ట్రెండింగ్ పోస్టులు ఈ విచ్ఛిన్నతను గురించి విచారం వ్యక్తం చేస్తున్నాయి. ఒక వినియోగదారు 'అమెరికాను ఓడించడానికి వారు ఏమీ చేయలేరా?' అని ప్రశ్నించారు. వాస్తవం ఏమిటంటే యుఎస్ డాలర్, మార్కెట్‌లపై ఆర్థికంగా ఆధారపడటం అమెరికాను ఒంటరిగా చేయడం కోసం ఏకీకృత ప్రయత్నాన్ని సంక్లిష్టం చేస్తుంది. ఫిబ్రవరి 21న ఫోర్బ్ విశ్లేషణ ప్రకారం, ట్రంప్ సుంకాలు అంతరాయం కలిగించినప్పటికీ ఈ ఆధారపడటాన్ని ఆయన ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటున్నాయి. ట్రంప్ వ్యూహం, భయం, ఆర్థిక ఒత్తిడి ద్వారా ప్రపంచాన్ని తన ఇష్టానికి లొంగమని ఒత్తిడి చేయగలదనే నమ్మకంతో అమెరికా ఉంది. ఇరాన్‌పై బాంబు దాడులు, రష్యాపై సుంకాలు, స్నేహిత దేశాలను బెదిరించడం వంటివి అమెరికా లాభం ఇతరులకు నష్టంగా ఉండాలనే శూన్య –సమీకరణ దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే ఈ విధానం విఫలమయ్యే ప్రమాదం కూడా ఉంది. ఫిబ్రవరి 28న రెస్పాన్సిబుల్ స్టేట్ క్రాఫ్ట్ ఉక్రెయిన్, యూరప్‌ను దూరం చేయడం రష్యాకు వ్యతిరేకంగా యుఎస్ స్థానాన్ని బలహీనపరుస్తుందని హెచ్చరించింది.అదే సమయంలో మార్చి 1న న్యూస్‌వీక్ మాజీ యుఎస్ రాయబారి జాన్ బోల్టన్ ట్రంప్ పుతిన్‌తో సమన్వయాన్ని 'సిగ్గుచేటు' గా విమర్శించారు. మార్చి 3న వాషింగ్టన్ పోస్ట్ సుంకాల ఆర్థిక పరిణామాలను హైలైట్ చేసింది. యుఎస్ ఆర్థిక మాంద్యం గురించి భయాలను సూచిస్తూ మార్చి 9 'టైమ్' ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ బలహీనతను తోసిపుచ్చినప్పటికీ, అది ఆయన ప్రభావాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. అంతేకాక, జెలెన్‌స్కీని 'సర్వాధికారి' అని పిలవడం (ఫోర్బ్ ఫిబ్రవరి 21) లేదా యూరోపియన్ నాయకులను అవమానించడం వంటి ట్రంప్ విధానాలు అమెరికా ఎప్పటినుంచో ఆధారపడిన సాఫ్ట్ పవర్‌ను క్షీణింపజేస్తాయి. మార్చి 2న ది కన్వర్సేషన్ హెచ్చరించిన ప్రకారం, ఇది జపాన్, దక్షిణ కొరియా వంటి స్నేహిత దేశాలకు యుఎస్ హామీలు నమ్మదగినవి కావని సంకేతాన్ని ఇస్తున్నది. ఆసియాలో అణు వ్యాప్తిని ప్రేరేపించే అవకాశం ఉంది. అమెరికాను నమ్మకమైన భాగస్వామిగా కాకుండా లావాదేవీ దౌర్జన్యకర్తగా దేశాలు గ్రహిస్తే అవి రష్యా–, చైనా ఆకాంక్షను బలోపేతం చేస్తూ ప్రత్యామ్నాయ సమన్వయాలను వెతకవచ్చు. నిశ్శబ్దంగా ఉండడం ఒక ఎంపిక కాదు. అమెరికాతో సైనిక ఘర్షణ అసంభవమైనది, అవాంఛనీయమైనప్పటికీ, దేశాలు ట్రంప్ బెదిరింపులను సమన్వయ దౌత్యం, ఆర్థిక ప్రతిచర్యల ద్వారా ఎదుర్కోవాలి. ఫిబ్రవరి 28న న్యూస్‌వీక్ నివేదించిన ప్రకారం, ఓవల్ ఆఫీస్ వివాదం తర్వాత యూరోపియన్ నాయకులు జెలెన్‌స్కీకి వెంటనే మద్దతు ప్రకటించడం ఒక ఆదర్శంగా నిలుస్తుంది. పోలాండ్ డొనాల్డ్ ట్రంప్, జర్మనీ ఫ్రెడరిక్ మెర్జ్ ఉక్రెయిన్‌తో ఐక్యతను ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ ఒత్తిడిని ధిక్కరించే సంకల్పాన్ని సూచించారు. సుంకాల బెదిరింపులను ఎదుర్కొంటున్న భారత్, మార్చి 7న బిబిసి న్యూస్ ఊహించిన ప్రకారం, యుకె, యుఎస్ సుంకాల చర్చల మధ్య తన సొంత లెవీలతో ప్రతీకారం తీర్చుకోవచ్చు. ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలి అడ్డంకుల్లో ఉన్నప్పటికీ యుఎస్ వీటో అధికారం వర్తించని జనరల్ అసెంబ్లీ ద్వారా చిన్న దేశాల స్వరాన్ని వినిపించగలదు. కెనడా, ఆస్ట్రేలియా, జపాన్, ఇయు వంటి మధ్యస్థ శక్తుల సమాహారం ఉద్రిక్తతను నివారిస్తూ, సార్వభౌమత్వాన్ని నొక్కిచెప్పే సమతుల్య ప్రతిస్పందనను రూపొందించవచ్చు.

# ఈడీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం లో గోషామహల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు













**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గురువారం నాడు ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ముందు కేంద్రప్రభుత్వంకు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం లో మెర్సీ ప్రియాంక ,విజయ ,రమణీ, సోనియా,మెట్టు సాయి ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ తో పాటు గోషామహల్ నియోజకవర్గం సీనియర్ మమతాసంతోష్‌గుప్తా, బద్దం సతీష్ గౌడ్. చిట్టీ. నర్సింగ్ నేత, సుభాష్, నగేష్, టాఖుర్ గోషామహల్ సీనియర్ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్ మహమ్మద్ ఇష్తేకర్ బి వెంకటేష్ మహమ్మద్ గౌస్ దీపక్ ,జాన్ ,ఆశోక్,ఆనంద్ ,ఆర్‌ఎ.వినోద్‌కూమార్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో రూ.1000 కోట్ల ఒప్పందం పెట్టుబడులకు జపాన్ కంపెనీ ఓకే!

## :సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 17తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ జపాన్ కంపెనీ మారుబెనీ ముందుకొచ్చింది. ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో సుమారు రూ.1000 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మరియు మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ వ్యాపారాలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మారుబెనీ కంపెనీలో సుమారు 50 వేల మంది పని చేస్తున్నారు.

30 వేల ఉద్యోగాలు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో జపాన్‌తో పాటు వివిధ దేశాల కంపెనీల ద్వారా దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడులు రావచ్చనే అంచనా ఉంది. ఫ్యూచర్‌సిటీలో మొదటి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ ముందుకు రావడం సంతోషకరమన్న సీఎం రేవంత్‌రెడ్డి, దీనివల్ల సుమారు 30 వేల ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు.మారుబెనీ కంపెనీ దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్?ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుపై లెటర్ ఆఫ్ ఇంటెంట్?పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. జపాన్ పరిశ్రమలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు.

ఏరోస్పేస్, డిఫెన్స్ : మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెట్టనుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సుమారు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.

తమ స్వస్థలంగానే : తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని, మారుబేని కంపెనీకి ప్రభుత్వం తరఫున తగిన మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. భారత్‌తో జపాన్‌కు అనేక ఏళ్లుగా స్నేహ సంబంధాలు ఉన్నందున పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని అన్నారు. తెలంగాణను, హైదరాబాద్?ను అభివృద్ధి చేసేందుకు ఎంచుకున్న విధానాలను మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అధికారి దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించిన ఆయన, రాష్ట్రంలోని అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉంటామన్నారు.

# ప్రశ్నార్థకంగా వారసత్వ కట్టడాల మనుగడ

అంతర్జాతీయ మానవాళిని ఆకర్షిస్తున్న సహజ సిద్ధమైన లేదా మానవ నిర్మిత కట్టడాలు లేదా ప్రదేశాలను “వారసత్వ కట్టడాలు (హెరిటేజ్ స్ట్రక్చర్స్)” లేదా “స్మారక చిహ్నాలు (మాన్యుమెంట్స్)” లేదా” ప్రదేశాలు (సైట్స్)” అని పిలుస్తారు. అత్యంత పురాతన దేవాలయాల నుంచి అత్యద్భుత కట్టడాల వరకు అన్ని ప్రదేశాలు అనాదిగా మానవ నాగరికత చిహ్నాలుగా, గత వారసత్వ సంపద పునాదులుగా కొనసాగుతూనే ఉన్నాయి. వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు మానవ సమాజ మానసిక ఆరోగ్య ప్రదాతలుగా, మానవాళి గత చరిత్రకు సాక్షాలుగా గంభీరంగా నిలబడి ఉన్నాయి. మన పునాదులను పటిష్ట పరుచుకోవడం, వాటి భద్రతకు నడుం బిగించడం నేటి ఆలోచనాపరమైన మానవాళి కర్తవ్యం. మనం నివసిస్తున్న ప్రదేశానికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. వాటిలో పురాతన కట్టడాలు, గత వైభవం కలిగిన దేవాలయాలు, అద్భుత సహజ ప్రకృతి ప్రదేశాలు, మనం సగర్వంగా చెప్పుకునే వారసత్వ కట్టడాలు ఉంటాయి. మన వారసత్వ కట్టడాలు, ఆకర్షణీయ స్థలాల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారడం, విపత్తులు/సంక్షోభాల విష వలయంలో చిక్కి విధ్వంసానికి గురి కావడం జరుగుతున్న వేళ, మన వారసత్వ నిర్మాణాలను కాపాడుకోవాలనే సదుద్దేశంతో “ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్” సంస్థ చొరవతో పాటు యునెస్కో సౌజన్యంతో ప్రతి ఏట 18 ఏప్రిల్ రోజున ప్రపంచ దేశాలు “అంతర్జాతీయ స్మారక చిహ్నాలు-ప్రదేశాల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్)” లేదా “ ప్రపంచ వారసత్వ దినోత్సవం (వరల్డ్ హెరిటేజ్ డే)” పాటించుట 1983 నుంచి కొనసాగుతున్నది. వారసత్వ కట్టడాలు, ఇతర ప్రజాదరణ పొందిన కట్టడాలు తరతరాలుగా మానవాళి విజ్ఞానాన్ని, వినోదాన్ని, మానసిక ప్రశాంతతను, పర్యాటకాన్ని అందిస్తూనే ఉన్నాయి. వీటిని అపురూపంగా కాపాడుకోవడం, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలను సత్వరమే తీసుకోవడం, మన సాంస్కృతిక వైభవ చిహ్నాలను సంరక్షించుకోవడం, వాటిని జాతీయ గుర్తింపు కలిగిన కట్టడాలుగా నిలబెట్టడం మన కనీస కర్తవ్యమని గమనించాలి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ ఏర్పడి 60 ఏండ్లు పూరితి అవుతున్న శుభ గడియల్లో 2025 అంతర్జాతీయ స్మారక చిహ్నాలు-ప్రదేశాల దినోత్సవ ఇతివృత్తంగా “విపత్తులు, సంక్షోభాలతో ప్రమాదంలో వారసత్వ కట్టడాలు - 60 ఏండ్ల ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ సంస్థ పకడ్బందీ కార్యాచరణ” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రకృతి సహజ విపత్తులు, మానవ సాయుధ సంక్షోభాలు, వాతావరణ ప్రతికూల మార్పులతో మన వారసత్వ కట్టడాల ఉనికి ప్రమాదపు అంచున నిలుస్తున్న వేళ ప్రభుత్వాలు, సంస్థలు, వృత్తి నిపుణ కళాకారులు, పౌర సమాజం, యువత చేయి చేయి కలిపి మన గత ఘన చరిత్రను కాపాడుకోవడం విధిగా జరగాలి. ప్రపంచవ్యాప్తంగా యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదలు 1,092 ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 845 సాంస్కృతిక, 209 సహజ, 38 మిశ్రమ కట్టడాలు లేదా ప్రదేశాలు ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో అత్యధిక వారసత్వ కట్టడాల్లో ఇటలీలో 54, చైనాలో 53, స్పెయిన్‌లో 47, జర్మనీలో 44, ఫ్రాన్స్‌లో 44, ఇండియాలో 43 ఉన్నాయి. 2024లో భారతంలో 43వ యునెస్కో గుర్తింపు పొందిన కట్టడంగా అస్సాంలోని “మెయిడమ్ -అహోం రాజవంపు కట్టడం“ జాబితాలో చేరింది. మన దేశంలోని యునెస్కో గుర్తింపు పొందిన 43 కట్టడాల్లో ముఖ్యమైనవిగా అజంతా గుహలు, ఎల్లోరా గుహలు, ఆగ్రా కోట, తాజ్‌మహల్, కోనార్క్ సూర్య దేవాలయం, మహాబలిపురం, కాజిరంగా నేషనల్ పార్క్, ఖజురాహో స్మారక చిహ్నం, ఫతేపూర్ సిక్రీ, కుతుబ్ మినార్, ఢిల్లీ ఎర్ర కోట, రామప్ప దేవాలయం, శాంతినికేతన్ లాంటివి ఉన్నాయి. మన పునాదులను కాపాడుకుంటూ, గత వైభవ చిహ్నాల నుంచి ప్రేరణ పొందుతూ, వాచి నుంచి విజ్ఞానాన్ని జుర్రుకుంటూ, పర్యాటక ప్రదేశాలుగా తలచి మానసిక ప్రశాంతతను పొందుతూ భాద్యతాయుతంగా కొనసాగుదాం. మన వారసత్వ మనుగడను మనమే సంరక్షించుకుందాం.

# దేవస్థానాలు ధర్మస్థానాలు కావాలి

భారతీయ సంస్కృతిలో దేవాలయాలు శాశ్వత విలువలకు నిలయాలు. ఇవి భక్తి, సంస్కృతి, సమాజ సేవకు కేంద్ర బిందువులుగా ఉన్నాయి. ఈ దేవస్థానాల నిర్వహణ, అభివృద్ధికి బాధ్యత వహించే వ్యక్తులు ధర్మకర్తలు. వీరి పాత్ర కేవలం నిర్వహణ పరంగా మాత్రమే కాక, సమాజ విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా ఉన్నదనేది మరువరాని విషయం. తెలుగు రాష్ట్రాల్లోని హిందూ దేవాలయాల ధర్మకర్తల నియామకాల్లో కొన్ని ఉమ్మడి అంశాలలో...ధర్మకర్తలు హిందువులై ఉండాలి. వారికి దేవాలయ వ్యవహారాల నిర్వహణలో ఆసక్తి, సామర్థ్యం ఉండాలి. సత్ప్రవర్తన కలిగి ఉండాలి. ఆర్థిక స్థిరత్వం కలిగి ఉండాలి. ధర్మకర్తల మండలి సభ్యుల సంఖ్య దేవాలయం యొక్క ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 5 నుండి 15 మంది వరకు సభ్యులు ఉండవచ్చు. రిజర్వేషన్లు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు) తప్పనిసరిగా ఉంటాయి. ప్రధాన అర్చకులు ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు. ధర్మకర్తల విధులు ఆయా దేవస్థానాల నియమ నిబంధనలపై ఆధార పడినప్పటికీ, కొన్ని సాధారణ ప్రమాణాలు ప్రతి ధర్మకర్తకు వర్తిస్తాయి. ముఖ్యంగా దేవస్థానం ఆస్తుల పరిరక్షణ, నిధుల పారదర్శక నిర్వహణ, పూజా విధుల పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యంగా నిలుస్తాయి. ఇవన్నీ ౧ష్ట్రవ ాాఅస్త్రతీఘ్రు ాతీఘుసవంష్ట జష్ఘుతీఙ్ఘుఎశ్రీవ ఖఅస ఎఆఅసబ =వశ్రీఅస్త్రఆశీబం ×అర్ఙబ్ఆశీఅం ఖఅస జుఅసశీషఎవత్ం ాాష్, 1987 వంటి చట్టాల ఆధారంగా నిర్వర్తించాల్సినవే. ధర్మకర్తలు రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి, సమాజ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించాలి. కొన్ని సందర్భాలలో ధర్మకర్తల అధిక జోక్యం వల్ల మతపరమైన సంప్రదాయాలలో అంతరాయం కలగడం, పరస్పర అభిమత రాహిత్యం ఏర్పడడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇది నిష్పాక్షికతకు విఘాతం కలిగించే ప్రమాదం. తమ చర్యలకు, నిర్ణయాలకు జవాబుదారీగా ఉండటం, అవసరమైనప్పుడు వివరణ ఇవ్వడం ముఖ్యం. భక్తులందరినీ సమానంగా చూడటం, ఎటువంటి వివక్ష చూపకుండా వ్యవహరించడం అవసరం. దేవస్థానం యొక్క ముఖ్యమైన విషయాలపై సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం ప్రధానాంశం. విధులు అలాగే బాధ్యతలు స్థానిక చట్టాలు మరియు దేవస్థానం యొక్క ప్రత్యేక నియమాల ప్రకారం మారవచ్చు. కొన్ని పెద్ద దేవస్థానాలలో ధర్మకర్తల మండలి ఉంటుంది, వారు ఈ బాధ్యతలను పంచుకుంటారు. ఒక అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. చిన్న దేవస్థానాలలో ఒకే ధర్మకర్త లేదా కొద్దిమంది ధర్మకర్తలు ఈ బాధ్యతలన్నింటినీ నిర్వర్తించవలసి ఉంటుంది.దేవస్థాన నిర్వహణలో ధర్మకర్తల పాత్ర పర్యవేక్షణకు పరిమితం కావాలి. నిత్యపూజా విధుల నిర్వహణ, ఆలయ ఉద్యోగుల నియామకం వంటి మతపరమైన అంశాల్లో వారికి శాస్త్రోక్త ఆచారాలను గౌరవించే దృక్పథం అవసరం. ఆలయ ప్రధాన పూజారులు, ఆగమ శాస్త్ర నిపుణులతో సలహా, సహకారం తీసుకొని ముందడుగు వేయాలి. ఇక భక్తుల సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ఆదాయ వ్యయాల సమాచారాన్ని ప్రజల ముందుంచే ప్రయత్నం చేయడం ద్వారా విశ్వసనీయత పెరుగుతుంది. ధర్మకర్తలు భక్తుల అభిప్రాయాలను వినడం, సమస్యలను పరిష్కరించడం ద్వారా ఆలయాన్ని ఒక సమిష్టి ఆధ్యాత్మిక కేంద్రముగా మార్చగలుగుతారు. ధర్మకర్తల పదవి అధికార లక్షణములతో పాటు పెద్ద బాధ్యతను కలిగి ఉంటుంది. ఇది సేవకు మార్గదర్శకం కావాలి. ధర్మకర్తలు తమ పాత్రను నిష్పక్షపాతంగా, నియమాల ప్రకారం, మతపరమైన సంప్రదాయాలను గౌరవిస్తూ నిర్వర్తించినప్పుడే దేవస్థానాలు నిజంగా “ధర్మస్థానాలు”గా నిలుస్తాయి. వారు మితిమీరిన జోక్యం కాకుండా, నియమిత పరిమితులలోనే పర్యవేక్షణ చేస్తే... ఆ దేవస్థానం భక్తుల విశ్వాసానికి అర్హత గలదు.

# బౌద్ధస్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం?

ధర్మపురి నియోజక వర్గంలోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, రెండు దశాబ్దాల క్రితం ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకునికాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా “దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా”, “జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం”గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం “నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు”, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్ట మౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. ఇటీవలి కాలంలో బౌద్ధ స్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం ఏర్పాటుకై తాజా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిర్ణయం గైకొన్నారు. వెల్గటూర్ మండలం కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉన్న పాషిగామ బౌద్ధ స్తూపం స్థానంలో సుమారు ఎకరం విస్తీర్ణంలో ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత

మంత్రి వర్యులు కొప్పుల చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలాన్ని స్థానిక నాయకులు అధికారులతో కలిసి స్థల పరిశీలన జరిపారు. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దం కాలంనాటి ఈ బౌద్ధ స్తూపం స్థానంలో 30 అడుగుల బుద్ధ విగ్రహం తోపాటు 25 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతోపాటు ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఇదివరకే సమీక్షించారు. ఈ మేరకు ఢిల్లీలో ఈ విగ్రహాల తయారీ పూర్తయినట్లు ఆయన ప్రకటించారు. కాగా ఇక్కడ లభ్యమైన అవశేషాలతో ఇక్కడే పురావస్తు మ్యూజియం ఏర్పాటు చేసి ధ్యాన మందిరం ఇతర బౌద్ధ ప్రాధాన్యత ఉన్న నిర్మాణాలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ధర్మపురి, గూడెం గుట్ట, కోటిలింగాల ప్రాంతాల మధ్యలో ఉన్న ఈ చారిత్రక ప్రాంతంలో అభివృద్ధి చర్యలు చేపడితే పర్యాటక హబ్ లాగా ఏర్పడుతుందని స్థానికులు కోరారు. సాధ్యాసాధ్యాలను బట్టి పూర్తిస్థాయిలో తగిన చర్యలు తీసుకుంటామని నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలంలో బుద్ద విగ్రహం ఏర్పాటు, మ్యూజియం విషయంలో ప్రస్తుత ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని ఈ ప్రాంత ప్రాచీనత్వ ప్రాధాన్యతను భావి తరాల ప్రజలు మరిచి పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎవ్వరిని ఎదగనీయకుండా విశ్వరూపం

ఏలూరు, ఏప్రిల్ 17, మర్రి చెట్టు నీడలో ఏ చెట్టూ ఎదగదంటారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వటవృక్షంతో మాజీ మంత్రి విశ్వరూప్ కుటుంబాన్ని ఆ పార్టీలోనే కొందరు నేతలే ఉదాహరణగా చెప్పుకుంటున్న వేళ.. వైసీపీ అధిష్టానం అందరికీ షాక్ ఇచ్చే న్యూస్ విడుదల చేసింది. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంత్రి పదవిని దక్కించుకున్న విశ్వరూప్.. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణలో వైసీపీలో హేమాహేమీలుగా ముద్ర వేసుకున్న పేర్ని నాని, కొడాలి నాని లాంటి వాళ్లే మంత్రి పదవిని కోల్పోయినా విశ్వరూప్ మాత్రం మళ్లీ మంత్రి పదవిని కాపాడుకోవడమే కాకుండా ఇంకా మంచి పోర్టుపోలియో దక్కించుకున్నారు. పార్టీ టిక్కెట్టు విషయంలో టిక్కెట్టు దక్కించుకున్న విశ్వరూప్ ఓటమి తరువాత వైసీపీ జిల్లా అధ్యక్షునిగా పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీ విడుదల చేసిన ఓ ప్రకటనలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆయన తనయుడు శ్రీకాంత్‌ను నియమిస్తూ పార్టీ అధినేత జగన్ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది..ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన అమలాపురంలో విశ్వరూప్ పార్టీలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ద్వితీయశ్రేణి నాయకులను ఎవ్వరినీ ఎదగనీయరన్న ఆరోపణలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేపన్నాక పార్టీలో టిక్కెట్టు రేసులో అడ్డువస్తారన్న ఆలోచనతోనే ఆర్థికంగా, సామాజికంగా బలం ఉన్నవారు ఎవ్వరైనా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుంటే ఏదోలా వారిని తన అనుచరగణంతో అడ్డుకట్టవేసే ప్రయత్నం చేస్తుంటారన్న విమర్శలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చురుగ్గా ఉండే దళిత నాయకులకు పోటీచేసే అవకాశం కల్పించకపోవడం, వారిని కలుపుకోకుండా పక్కనపెట్టడం వంటి చర్యలుతో చేదు అనుభవాన్ని చవిచూసిన వారు చాలా సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసిన సందర్భాలు నియోజకవర్గంలో కనిపించాయి. ఈ కారణంచేతనే చాలా మంది పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారని చెబుతుంటారు. తాజాగా వైసీపీ ప్రకటించిన పార్టీ పదవుల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త పదవులు దక్కించుకోవడంపై వైసీపీలోనే అసంతృప్తి జ్వాలలు నివురుగప్పిన నిప్పులా మారాయి.కోనసీమలో దళిత వర్గం నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్న పినిపే విశ్వరూప్ ఆపార్టీ చాలా ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దళిత వర్గంలోనే చాలా మంది ఔత్సాహిక కీలక నాయకులున్నా వారు కేవలం పార్టీ కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామన్నది వారి వాదన కాగా తాజా పరిణామాలను పరిశీలిస్తే కోనసీమలో ఎస్సీ వర్గం నుంచి విశ్వరూప్ కుటుంబం తప్ప వేరే ఆప్షన్ లేదన్నట్లుగా రెండు కీలక పదవులు కట్టబెట్టడం చూస్తే ఇదే ఆలోచనలో ఉందా అన్నది స్పష్టం అవుతుంది. అయితే పార్టీ తీసుకున్న ఈనిర్ణయం పట్లా సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి.. విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ అనే వాలంటీరు హత్యకేసులో అభియోగాలను ఎదుర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితునిగా ఉన్నారు కూడా. అయితే అవేమీ వైసీపీ పట్టించుకోకుండా తాజాగా ప్రకటించిన పదవుల్లో డాక్టర్ శ్రీకాంత్‌కు కీలకమైన అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్త పదవిని కట్టబెట్టింది. గత కొన్ని రోజులుగా జిల్లా అధ్యక్షుడ్ని మారుస్తారన్న ప్రచారం జోరుగా సాగినా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్‌నే కొనసాగిస్తారని, ఆయన తనయుడు శ్రీకాంత్ విషయంలో వాలంటీర్ హత్య కేసు అభియోగాలు అడ్డంకిగా మారతాయని అంతా భావించారు. అయితే వైసీపీ అధిష్టానం నిర్ణయం స్థానికంగా చర్చకు దారితీసింది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో అమలాపురం వైసీపీ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వార్ నడిచిందని గుసగుసలు వినిపించాయి. ఒక దశలో తన తండ్రి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా టిక్కెటు తనకే కేటాయించాలని శ్రీకాంత్ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే అమలాపురంలో పోటీచేసేది నేనే అంటూ విశ్వరూప్ ప్రకటించడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అయితే ఆ తరువాత శ్రీకాంత్ నియోజకవర్గానికి దూరం అయ్యారు. అయితే దీనిపై కూడా పలు విమర్శలు వచ్చాయి. తండ్రికి అమలాపురం, కుమారునికి పి.గన్నవరం టిక్కెట్టు కేటాయిస్తారనే ఈతరహా మైండ్ గేమ్ ఆడారన్న గుసగుసలు వినిపించాయి..

## ఏబీవీ లెక్కేంటో...

కాకినాడ, ఏప్రిల్ 17, 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి దాడి కేసుపై కొత్త రాజకీయం ప్రారంభమయింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కోడికత్తి శీను కుటుంబాన్ని పరామర్శించారు. శీను తప్పు చేసి ఉండవచ్చు కానీ.. జగన్ మోహన్ రెడ్డి వైఖరి వల్ల ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ అంశంపై వైఎస్ఆర్‌సీపీకి చెందిన పత్రికలో ఓ కథనం వచ్చింది. జగన్ కోడికత్తి శీను దాడి చేసినప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా ఏబీవీనే ఉన్నారు. జగన్ పై కోడికత్తి దాడి వెనుక ఆయన ఉన్నారని ఇదే సాక్ష్యమని.. ఆరోపించింది. వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అదే ప్రకటన చేశారు. వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియాలో స్పందించారు. జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసు గురించి, శీనుకు జరిగిన అన్యాయం గురించి, విచారణ గురించి మొత్తం చర్చించడానికి తాను రెడీ అయినా.. అది సాక్షి టీవీలో అయినా సరే సిద్ధమని ప్రకటించారు. జగన్ పై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే అప్పట్లో పోలీసులపై నమ్మకం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని జగన్ , వైసీపీ తరపున హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కేంద్రం తాము నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో దర్యాప్తు చేయిస్తామని తెలిపింది. దాంతో కేసు ఏపీ పోలీసుల నుంచి ఎన్ఐఏకు బదిలీ అయింది. ఎన్ఐఏ సహజంగా.. జాతీయ భద్రతతో సంబంధం ఉన్న కీలక కేసుల్నే చూస్తోంది. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకు వచ్చేలా ఏళ్ల తరబడి ప్రయత్నించి సక్సెస్ అయిన ఇప్పుడు ప్రశ్నిస్తోంది. అలాంటి ఎన్ఐఏ.. జగన్ పై దాడి కేసును సమగ్రంగా పరిశోధించింది. కోడికత్తి శీను దాడి చేయడానికి ఎవరూ పురికొల్పలేదని తేల్చారు. అయితే ఎనఐఏ లాంటి దిగ్గజ సంస్థ దర్యాప్తులో నిజాలు తేలలేదని వైఎస్ఆర్‌సీపీఆరోపిస్తోంది. జగన్ బాధితుడిగా సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరు కావడం లేదు. దీనిపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆరేళ్లకుపైగా జనపల్లి శ్రీనివాసరావు జైలుకే పరిమితమయ్యారు. జగన్ వీరాభిమాని అయిన జనపల్లి శీను జగన్ కు భారీ మెజార్టీ రావడానికి.. సానుభూతి వచ్చేలా దాడి చేశానని చెబుతూ వస్తున్నారు. కానీ ఆయనపై వైసీపీ నేతలకు మాత్రం అభిమానం లేదు. ఆయన టీడీపీ కుట్ర కారణంగా దాడి చేశారని నమ్ముతున్నారు.

## మంటలు పుట్టిస్తున్న కొత్త కామెంట్స్...

మెదక్, ఏప్రిల్ 17, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన ఈ హాట్ కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పడిపోవాలని కొంతమంది కోరుకుంటున్నారా? మాకొద్దీ కాంగ్రెస్ సర్కార్ అని అంటున్నారా? ఎవరిని ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు? రేవంత్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అవసరమైతే సాయం కూడా చేస్తామని ఆ కొందరు అంటున్నారా? మరో మూడున్నరేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగాలని గులాబీ బాస్ కేసీఆర్ కోరుకుంటుంటే.. ఇలాంటి సమయంలో అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ తెలంగాణలో హాట్ టాపిక్ గా మారాయి?బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో మంటలు రేపుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ సర్కార్ ను పడగొట్టడానికి అవసరమైతే తాము సాయం చేస్తామని బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కోరుకుంటున్నారని ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటున్న ఆ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ఎవరని ఇటు ప్రభుత్వం పెద్దలు, అటు ప్రతిపక్షాలు కూడా ఆరా తీస్తున్నాయంట. మరో మూడున్నరేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగాలని కొద్దిరోజుల క్రితం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి సమయంలో అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు చాలా ఇంట్రస్టింగ్‌గా మారాయి.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలోని బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు విసుగు చెందుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా తొగుట మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయవర్గాల్లో తీవ్ర కలకలమే రేపుతున్నాయి. ప్రభుత్వ విధానాల పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న పారిశ్రామికవేత్తలు, బిల్డర్లు అవసరమైతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని.. అంతేకాదు వాటికయ్యే ఖర్చును కూడా తామే భరిస్తామని వారు తనతో చెప్పినట్లు తోగుట సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పెద్ద బాంబే పేల్చారు.

# రద్దు చేస్తే... ప్రయాణం సాగేదెలా...

అనంతపురం, ఏప్రిల్ 17, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంతకల్ డివిజన్‌లో ధర్మవరం స్టేషన్ వద్ద యార్డ్ రీ మోడలింగ్ పనులు జరుగుతున్నాయి. దాని కారణంగా కీలక రైళ్లను రోజుల తరబడి దక్షిణ మధ్య రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే మరికొన్ని రైళ్ల రూట్ మార్చింద. కొన్నింటిని పాక్షికంగా రద్దు చేశారు.

1) 57403- తిరుపతి -గుంతకల్ ట్రైన్ 16.04.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు.

2) 57404- గుంతకల్ -తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 19.05.25 వరకు రద్దు చేశారు.

3) 57405 - తిరుపతి - కదిరి దేవరపల్లి ట్రైన్-15.04.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు.

4) 57406- కదిరి దేవరపల్లి - తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

5) 06595- ఖాఖీ బెంగళూరు -ధర్మవరం ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

6) 06596- ధర్మవరం -ఖాఖీ బెంగళూరు ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

7) 77213-గుంతకల్ - హిందూపూర్ ట్రైన్ 04.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

8) 77214- హిందూపూర్ - గుంతకల్ ట్రైన్ 05.05.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు.

9) 12765-తిరుపతి -అమరావతి ట్రైన్ మే నెల 06,10,13,17 తేదీల్లో రద్దు చేశారు.

10) 12766-అమరావతి -తిరుపతి ట్రైన్ మే నెల 05,08,12,15 తేదీల్లో రద్దు చేశారు.

11) 16571- యశ్వంత్ పూర్ - బీదర్ ట్రైన్ మే నెల 12,13,15 తేదీల్లో రద్దు చేశారు.

12) 16572-బీదర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 12,13,14,16 తేదీల్లో రద్దు చేశారు.

13) 16583-యశ్వంత్ పూర్ -లాతూర్ ట్రైన్ మే నెల 14,16, 17 తేదీల్లో రద్దు చేశారు.

14) 16584-లాతూర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 15వ తేదీన రద్దు చేశారు.

15) 11311- సోలాపూర్-హస్సన్ ట్రైన్ 11.05.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు.

16) 11312-హస్సన్ -సోలాపూర్ ట్రైన్ 12.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు

1)17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు కదిరి స్టేషన్ వరకే వెళుతుంది

2) 17248 ధర్మవరం- నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు- కదిరి నుంచి బయల్దేరుతుంది.

3) 17215- మచిలీపట్నం -ధర్మవరం- ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది.

4) 17216- ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుంది

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు

1) 17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు - కదిరి స్టేషన్ వరకే వెళుతుంది

2) 17248- ధర్మవరం- నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు - కదిరి నుంచి బయల్దేరుతుంది.

3) 17215- మచిలీపట్నం -ధర్మవరం ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది.

4) 17216- ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుంది

దారి మళ్లించిన ట్రైన్స్ ఇవే

1) 16331 ఊటి ముంబై -త్రివేండ్రం ట్రైన్ -04.05.25,11.05.25 తేదీల్లో గుంతకల్, అనంతపూర్, ధర్మవరం, హిందూపూర్ బదులుగా గుత్తి, రేణిగుంట మీదుగా వెళుతుంది

2) 07605 తిరుపతి -అకోలా ట్రైన్ 09.05,25,16.05.25 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులుగా తిరుపతి,రేణిగుంట, గుత్తి స్టేషన్‌లపై నుంచి వెళుతుంది.

3) 07606- అకోలా -తిరుపతి ట్రైన్ మే 04,11 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి వెళుతుంది.

4) 12770- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 06,09,13,16 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.

5) 12769-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 05,09,12,16 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది

6)12731-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 08,11,15 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది

7) 12732- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 07,10,14 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.

8) 07191-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 5,12 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది.

9) 07192- మదురై-కాచిగూడ ట్రైన్ మే నెల 7,14 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు పాకాల, తిరుపతి, రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది

10) 16339 ఊటి ముంబై- నాగర్ కోయిల్ ట్రైన్ మే నెల 6,7,8,10,13,14,15 తేదీల్లో గుంతకల్, అనంతపురం, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుంతకల్, గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది

11) 16340-నాగర్ కోయిల్-మదురై ట్రైన్ మే నెల 5,6,7,9,12,13,14,16 తేదీల్లో తిరుపతి,పాకాల, ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు తిరుపతి, రేణిగుంట,గుత్తి మీదుగా వెళుతుంది

12) 22715-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 10,17 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు డోన్, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది

13) 22716-మదురై-తిరుపతి ట్రైన్ మే నెల 4,11 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు తిరుపతి, రేణిగుంట, డోన్ మీదుగా వెళుతుంది

14) 16591- హుబ్బిలి-మైసూర్ ట్రైన్ 15.05.25 నుంచి 20.05.25 వరకూ గుంతకల్, అనంతపురం, ధర్మవరం బదులు బళ్లారి, రాయదుర్గ్,యశ్వంతపూర్ మీదుగా వెళుతుంది

15) 16592- మైసూర్- హుబ్బిలి ట్రైన్ 11.05.25 నుంచి 17.05.25 వరకూ ధర్మవరం, అనంతపురం,గుంతకల్, బదులు యశ్వంతపూర్, రాయదుర్గ్, బళ్లారి మీదుగా వెళుతుంది.

16) 12592-యశ్వంత్ పూర్-గోరఖ్ పూర్ ట్రైన్ మే నెల 12న యశ్వంత్‌పూర్, ఎలహంక,ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు యశ్వంత్ పూర్, గుంతకల్,బళ్లారి, రాయచూరు మీదుగా వెళుతుంది.

17) 22831-హౌరా యశ్వంత్ పూర్ ట్రైన్ మే నెల 14న డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం బదులు డోన్, గుంతకల్, బళ్లారి మీదుగా వెళుతుంది.

18) 16532 - ఖాఖీ బెంగుళూరు-అజ్మీర్ ట్రైన్ మే నెల 16న యస్వంత్ పూర్, ధర్మవరం,గుంతకల్, బళ్లారి బదులు యశ్వంత్ పూర్, బళ్లారి, హుబ్బిలి మీదుగా వెళుతుంది.

19) 16531 అజ్మీర్- ఖాఖీ బెంగుళూరు- ట్రైన్ మే నెల 12న బళ్లారి,గుంతకల్, ధర్మవరం, యశ్వంత్ పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, యశ్వంత్ పూర్ మీదుగా వెళుతుంది.

20) 16533- భగత్ కీ కోఠీ - ఖాఖీ బెంగుళూరు ట్రైన్ మే నెల 14న బళ్లారి, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, యశ్వంత్‌పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, రాయిదుర్గ్ మీదుగా వెళుతుంది

21) 22602- సాయి నగర్ షిర్డీ-చెన్నై సెంట్రల్ ట్రైన్ మే నెల 16 న గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, ఎలహంక, కృష్ణరాజపురం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది.

22) 16332- త్రివేండ్రమ్ - ఊటి ముంబై మే నెల 10 కృష్ణ రాజపురం, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది.

# కరకట్ట గెస్ట్ హౌస్ లలో ఏం జరుగుతున్నాయి...

విజయవాడ, ఏప్రిల్ 17, ఆంధ్రప్రదేశ్ అధికార వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు పట్టు సాధించే క్రమంలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వానికి తలవొంపులు తెచ్చేవిగా మారుతున్నాయి. నిఘా వర్గాలకు తెలిసినా పూర్తి స్థాయి సమాచారాన్ని ఉన్నత స్థాయిలో నివేదించక పోవడంతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారుతోందనే విమర్శలు ఉన్నాయి. .ఏపీ ముఖ్యమంత్రి ఉండవల్లి నివాసానికి కూతవేటు దూరంలో. కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌ల్లో జరుగుతున్న కార్యకలాపాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సార్లు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలో జరుగుతున్న పార్టీల్లో ఇటీవల ఓ ఉన్నతాధికారిని హనీ ట్రాప్ చేశారనే వార్తల నేపథ్యంలో పార్టీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌లతో పాటు, మంగళగిరి ప్రాంతంలో వారాంతాల్లో ఉన్నత స్థాయి అధికారుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్టీల వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పనులు చక్కబెట్టే పవర్ బ్రోకర్లు వీటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.కృష్ణానది వెంబడి ఉన్న గెస్ట్‌హౌస్‌లతో పాటు స్విమ్మింగ్ పూల్స్, శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. కొందరు ఉన్నతాధికారులు వ్యాయామం కోసం, విరామ సమయాల్లో ఇక్కడ సేదతీరుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం జరిగిన పార్టీపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అర్ధరాత్రి వరకు సాగిన ఈ పార్టీ వీడియోలను కొందరు సేకరించి ప్రభుత్వానికి చేరవేశారు. ఇదంతా పథకం ప్రకారం జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కరకట్ట వెంబడి ఉన్న వనంలో జరిగిన పార్టీపై నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో కొందరు అధికారుల బదిలీలు జరిగాయి.మరోవైపు పథకం ప్రకారం పార్టీకి ఆహ్వానించి తనను బలి చేశారని ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అధికారి సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందని ఆయన చెబుతున్నారు.కరకట్ట పార్టీలో పాల్గొన్న వారి వ్యవహార శైలిపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నా అక్కడ జరిగిన పార్టీ, దాని నిర్వాహకులపై ఎలాంటి చర్యలు లేకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ముఖ్యమంత్రి నివాసానికి చేరువలో తరచూ ఈ తరహా కార్యక్రమాలు జరుగుతున్నా వాటిని కట్టడి చేయక పోవడం వెనుక గుట్టు అంతు చిక్కడం లేదు. ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న అధికారులకు వల వేసి వారిని ఉచ్చులోకి దించుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ శాఖల్లో త పనులు చక్కబెట్టుకోడానికి వారిని ప్రలోభాలకు గురి చేసి పబ్బం గడుపుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల కృష్ణా తీరంలో జరిగిన పార్టీపై ప్రభుత్వం తీవ్రంగానే స్పందించినా అక్కడ ఏమి జరిగిందో బయటకు పొక్కనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. పార్టీలో మద్యానికి మాత్రమే పరిమితమయ్యారా, చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడ్డారా అనే దానిపై స్పష్టత రాలేదు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు జరిగితే ఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులు ఏం చర్యలు చేపట్టారనే దానిపై కూడా స్పష్టత లేదు. ఈ తరహా కార్యక్రమాల నిర్వాహకుల్ని కట్టడి చేస్తున్న దాఖలాలు కూడా లేవు. హై ప్రొఫైల్ వ్యక్తుల కనుసన్నల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఏపీలో కొందరు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా అవి ముఖ్యమంత్రి వరకు చేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు సన్నిహితులతో కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఇటీవల పత్రికల్లో కథనాలు సైతం వెలువడ్డాయి.ఈ క్రమంలో అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం కూడా చర్చనీయాంశంగా అయ్యింది. కొందరు అధికారుల భార్యలు విజయవాడ నగరంలోని స్టార్ హోటళ్లలో ప్రత్యేకంగా కార్యాలయాలను, బొటిక్‌లు నిర్వహిస్తూ ప్రభుత్వ పనులు చక్కబెడుతున్నారని ప్రతి పనికి రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరిగింది.ఆరేడుగురు అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి క్లీన్ చిట్ ఇచ్చేశారని ఐఏఎస్ అధికారులు గుర్తు చేస్తున్నారు. 2018లో ఓ అధికారి క్రమశిక్షణా రాహిత్యంపై అప్పటి డీజీపీ ఠాకూర్ నివేదిక ఇచ్చినా వాటిపై చర్యలు తీసుకోలేదని, నివేదికలో ఉన్న ఆరోపణల్ని వ్యక్తిగత అంశాలుగా పరిగణించి వదిలేశారని సదరు అధికారి ఇప్పుడు కీలక బాధ్యతల్లో ఉన్నారని, వ్యక్తిగత అలవాట్ల ఆధారంగా కొందరిని టార్గెట్ చేయడం ఏమిటనే చర్చ జరుగుతోంది.

# చెల్లెమ్మకు దారేదీ...

కడప, ఏప్రిల్ 17, వైఎస్ షర్మిల పయనమెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు. పదిహేనే ళ్లన నుంచి అంటే 2014 రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కోలుకునే పరిస్థితి లేదు. ఇక కోలుకోనే అవకాశాలు కూడా లేవు. టీడీపీ, వైసీపీ వంటి బలమైన పార్టీలు కూడా కాంగ్రెస్ ను కలుపుకుని పోయేందుకు ప్రయత్నించవు. అందుకే తమకు దగ్గరగా ఉన్న ఏమీ ఓటు బ్యాంకులేని కాలం చెల్లిన సిద్ధాంతాలతో పయనిస్తున్న కమ్యునిస్టులతోనే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. అందుకే వైఎస్ షర్మిలకు రాజకీయ భవిష్యత్ కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఆమె మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

# విజయసాయిరెడ్డికి... వయా బీజేపీనా...

నెల్లూరు, ఏప్రిల్ 17, ఆంధ్రప్రదేశ్ లో రాజ్యసభ ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. వైసీపీ ఎంపీ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీగా ఉన్న స్థానాన్ని ఎన్నికల కమిషన్ భర్తీ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 29వ తేదీ వరకూ ఈ ఎన్నిక కోసం నామినేషన్లను స్వీకరించనున్నారు. 30వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. మే 2వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. మే 9వ తేదీన ఎన్నికను నిర్వహించనున్నారు. అదే రోజు ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో ఈ స్థానానికి ఎవరు ఎంపిక అవుతారన్న దానిపై పెద్దయెత్తున చర్చ మొదలయింది. ఇప్పటికే అనేక మంది ఆశావహులు మూడు పార్టీల్లోనూ ఉన్నారు. ఇప్పటి వరకూ రాజ్యసభలో జనసేనకు ప్రాధాన్యత లేదు. అయితే ఈసారి జనసేనకు అవకాశమిస్తారా? లేదా టీడీపీ ఈ స్థానం తీసుకుంటుందా? అన్నది చూడాలి. మరోవైపు రాజ్యసభలో తాను సొంతంగా బలం పెంచుకోవడానికి బీజేపీ ఈ రాజ్యసభ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే విజయసాయిరెడ్డిని ఒప్పించి రాజీనామా చేయించింది బీజేపీ కావడంతో ఆ స్థానాన్ని తమకే ఇవ్వాలని బీజేపీ కోరనుంది. అయితే ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు అవకాశం కల్పించాము కాబట్టి ఈ స్థానాన్ని తమకు ఇవ్వాలని టీడీపీ కోరనున్నట్లు తెలిసింది. మరొకవైపు జనసేనకు రాజ్యసభలో అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఆ పార్టీ కూడా ఈ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చివరకు బీజేపీదే పై చేయి అవుతుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు త్వరిత గతిన పూర్తి కావాలంటే కొన్ని పదవులు త్యాగం చేయాల్సి వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే బీజేపీకే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని ఇచ్చే అవకాశముందన్న అంచనాలు కూడా ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈరోజు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు నాయుడు కేంద్ర పెద్దలతో మాట్లాడే అవకాశముందని కూడా చెబుతున్నారు. సాయిరెడ్డి ఒకే అంటే... మరొక వైపు ఈ స్థానంలో తిరిగి విజయసాయిరెడ్డి పోటీ చేసే విషయాన్ని కూడా కొట్టిపారేయాలేమంటున్నారు. గతంలో వైసీపీ రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆర్. కృష్ణయ్య తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా తిరిగి బీజేపీలో చేరి రాజ్యసభకు పోటీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది.

అదే జరిగితే విజయసాయిరెడ్డికే తిరిగి బీజేపీ టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. విజయసాయిరెడ్డికి బీజేపీ ఢిల్లీ పెద్దలతో ఉన్న సంబంధాలతో ఈ ప్రచారం నిజమయ్యే అవకాశాలు లేకపోలేదు. విజయసాయిరెడ్డి కాకుంటే మాత్రం ఆంధ్రప్రదేశ్ నుంచి మరో కీలక నేతను ఈ పదవికి ఎంపిక చేసే అవకాశాలున్నాయన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# గంటాకు వార్నింగ్...

విశాఖపట్టణం, ఏప్రిల్ 17, మ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ ఆంధ్రప్రదేశ్ పరువు తీసేలా ఉందని టీడీపీ అధినాయకత్వం అభిప్రాయపడింది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. “ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ - విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి” అంటూ ట్వీట్ చేశారు.అయితే ఈ ట్వీట్ పై టీడీపీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న సొంత పార్టీపై ఇలాంటి ట్వీట్లు చేయడం ఏంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. ఇలా చేయడం పార్టీతో పాటు ప్రభుత్వం పరువు కూడా తీసినట్లవుతుందని అభిప్రాయపడింది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. అలాగే పౌర విమానయానశాఖ మంత్రి కూడా కింజారపు రామ్మోహన్ నాయుడు ఉన్నారు. పార్టీ అంతర్గత సమావేశాల్లోనైనా ఈ విషయాలు మాట్లాడాలి. లేకుంటే నేరుగా తెలుగుదేశం పార్టీకి చెందిన రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లాలి. అంతే తప్పించి ఇలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి పరువును బజారు కీడ్చటమేంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ పై టీడీపీ నాయకత్వం వివరణ ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది.కావాలనే గంటా శ్రీనివాసరావు ఈ ట్వీట్ చేసినట్లు అర్ధ మవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలంటూ టీడీపీ అధినాయకత్వం గంటా శ్రీనివాసరావుకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ట్వీట్ ను చూస్తుంటే కావాలని, ప్రభుత్వాన్ని, పార్టీని ఇరుకున పెట్టాన్న ప్రయత్నమే ఆయనలో కనపడుతుందని చంద్రబాబు నాయుడు కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన ఈ ట్వీట్ మాత్రం పార్టీలో పెద్దయెత్తున చర్చకు దారితీసింది.

# మహిళలను రాణులుగా మారుస్తున్న ముద్ర..

హైదరాబాద్, ఏప్రిల్ 17, )ఒక కుటుంబంలో చదువుకున్న మహిళ ఉంటే ఆ కుటుంబం ఎంతో ఉన్నత స్థాయికి చేరుతుంది అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ కుటుంబంతోపాటు సమాజం, దేశం కూడా ప్రగతి నడుస్తాయి. మహిళలు పారిశ్రామిక రంగంలో ఎదిగితే మరింత ప్రయోజనాలు కలుగుతాయి. ఆమె ఉన్నత స్థాయికి చేరడంతో పాటు ఆ పారిశ్రామిక రంగంలో ఉన్న మిగిలిన చాలామందికి కూడా ఉపాధి కలుగుతుంది. పొదుపుకు ప్రాధాన్యత లభిస్తుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం కూడా మహిళల అభ్యున్నతి కోసం ఇప్పటివరకు ఎన్నో చర్యలను చేపట్టింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా ఎంతో మంది మహిళలకు ప్రోత్సాహం అందిస్తుంది. అప్పటి రోజులలో మహిళలు ఎక్కువగా కూలి పనుల మీద ఆధారపడి బతికే వాళ్ళు. చిన్న పరిశ్రమల స్థాపన అనేది అప్పటి వారికి తెలియని అంశంగా ఉండేది. దీనికి ప్రధాన కారణం పెట్టుబడి అని చెప్పొచ్చు. అప్పట్లో తినడానికే తిండి లేక ఇబ్బంది పడే కుటుంబాలు పెట్టుబడిని ఎక్కడ నుంచి వస్తాయి. ఇటువంటి పరిస్థితిని పీఎంఎంవై చాలా సుమూలంగా మార్చిందని చెప్పొచ్చు.ఈ పథకం కింద మహిళలు రుణాలు పొంది టైలరింగ్ యూనిట్లు, బ్యూటీ పార్లర్స్, ఫుడ్ స్టాల్స్, అగ్రిపాసెసింగ్ యూనిట్స్ అలాగే దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు. ఇది వారి జీవితంలో ఆర్థిక పరిస్థితులతో పాటు సమాజంలో వాళ్లకు గొప్ప మార్పును కూడా మెరుగుపరిచిందని చెప్పడంలో సందేహం లేదు. మహిళలు ఆర్థికంగా మెరుగుపడినప్పుడు వాళ్ళ పిల్లల చదువు మరియు ఆరోగ్యం కూడా బాగుంటుంది. మహిళలు వాటికి ఖర్చు చేయగలిగితే వారి ఆర్థిక స్తోమత కూడా మెరుగుపడుతుంది. ఈ క్రమంలో రాబోయే భవిష్యత్తు తరాలు ఉన్నతంగా ఎదుగుతాయి. ఈ విధంగా పీఎం ఎం వై సూక్ష్మ వ్యవస్థాపకులను ప్రోత్సహించడంతోపాటు సాధికారత మరియు ఆర్థికంగా చురుకైన మహిళలను తయారు చేస్తుందని చెప్పొచ్చు. ప్రధానమంత్రి ముద్ర యోజన రుణాలు తీసుకున్న వాళ్లలో సుమారు 68% వరకు మహిళలే ఉన్నారు.ఈ పథకం కింద రుణం తీసుకున్న మహిళలకు సిఏజిఆర్ 2016 నుంచి 2025 ఆర్థిక సంవత్సరాల మధ్య 13 % గా ఉంటుంది. ఈ క్రమంలో మహిళల పొదుపులో 14% పెరిగాయి. ఈ పథకం కింద రుణాలను తీసుకోవడంతోపాటు వాటిని ఉపయోగించడం వలన జరిగిన ఆర్థిక ప్రగతిని కూడా ఇవి సూచిస్తున్నాయని తెలుస్తుంది. ప్రస్తుతం పీఎంఎంవై మెరుగైన ఫలితాలు సాధించిన క్రమంలో మహిళల సాధికారత మరియు ప్రగతి కోసం ప్రభుత్వం మరింత కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది. అర్హులైన మహిళలకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడం అలాగే వ్యాపార విస్తరణకు అవకాశం కల్పించడం వంటివి చేయాల్సి ఉంది.

# నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం




అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవాన్ని (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితిలోని సభ్యదేశాలు వారసత్వ సంపద పరిరక్షణకోసం ఒకరికొకరు వివిధ అంశాలలో పరస్పరం సహకరించుకోవాలన్న ప్రధానలక్ష్యంతో ఈ ప్రపంచ వారసత్వ దినోత్సవం ఏర్పాటుచేయబడింది.

ప్రపంచ దేశాలలోని వారసత్వ సంపద పరిరక్షణ అనే అంశంపై 'ఐక్యరాజ్య సమితి' (యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్), 'అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ సంఘం' సంయుక్త ఆధ్వర్యంలో ఆఫ్రికాలోని ట్యూనీషియాలో 1982, ఏప్రిల్ 18న ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు వారసత్వ సంపద పరిరక్షణకు చేయవలసిన పనులు, నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. అలా సదస్సు ప్రారంభమైన ఏప్రిల్ 18వ తేదీని 'ప్రపంచ వారసత్వ దినోత్సవం'గా ప్రకటించాలని యునెస్కోకి ప్రతిపాదనలు పంపగా,. 1983లో ఆమోదించి ఏప్రిల్ 18వ తేదిని ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించింది.

ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు.

భారతదేశం నుండి ఇప్పటివరకు 40 ప్రదేశాలు యూనెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో భారత్ నుండి స్థానం సంపాదించాయి. సాంస్కృతిక ప్రదేశాలు మొత్తం 24 అందులో

1.ఆగ్రా కోట (1983)
2.అజంతా గుహలు (1983)
3.ఎల్లోరా గుహలు (1983)
4.తాజ్ మహల్ (1983)
5.కోణార్క సూర్య దేవాలయం (1984)
6.మహాబలిపురం వద్ద గల కట్టడాల సముదాయం (1984)
7.గోవా చర్చులు, కాన్వెంట్లు (1986)
8.ఫతేపూర్ సిక్రీ (1986)
9.హంపి వద్ద గల కట్టడాల సముదాయం (1986)
10.ఖజురహో కట్టడాలు (1986)
11.ఎలిఫెంటా గుహలు గుహలు (1987)
13.గ్రేట్ లివింగ్ చోళా టెంపుల్స్ (1987)
13.పట్టడకళ్ కట్టడాల సముదాయం (1987)
14.సాంచిలోని బౌద్ధ కట్టడాలు (1989)
15.హుమాయూన్ సమాధి (1993)
16.కుతుబ్ మినార్ కట్టడాలు (1993)
17.భారతీయ పర్వత రైల్వేలు (1999)
18.బోధ గయాలోని మహాబోధి ఆలయ సముదాయం (2002)
19.భీమ్‌బేట్కా శిలా గుహలు (2003)
20.చంపానేర్ పవాగాద్ ఆర్కియాలజికల్ పార్క్ (2004)
21.ఛత్రపతి శివాజీ టెర్మినస్ (గతంలో విక్టోరియా టెర్మినస్) (2004)
22.ఎఱ్ఱకోట (2007)
23.జైపూర్ జంతర్ మంతర్ (2010)
24.రాజస్థాన్ హిల్ ఫోర్ట్స్ (2013)
25.రాణి కీ వావ్ (2014)
26.గ్రేట్ హిమాలయాస్ జాతీయ ఉద్యానవనం (2014)
27.బీహార్ లోని నలంద వద్ద ఉన్న నలంద మహావిహార పురావస్తు ప్రదేశం (2016)
28.ది ఆర్కిటెక్చరల్ వర్క్ ఆఫ్ లే కార్బూసియర్ (2016)
29.చారిత్రాత్మక నగరం అహ్మదాబాద్ (2017)
30.విక్టోరియన్ అండ్ ఆర్ట్ డెకో ఎన్సెంబుల్ (ముంబై) (2018)
31.జైపూర్ (2019)
32.రామప్ప దేవాలయం (2021)
33.ధోలావీరా (2021) ఉండగా

సహజసిద్ధమైన ప్రదేశాలు (6) 1.కాజీరంగా జాతీయవనం (1985)
2.కియోలాడియో జాతీయ ఉద్యానవనం (1985)
3.మానస్ జాతీయ అభయారణ్యం (1985)
4.సుందర్‌బన్స్ జాతీయ ఉద్యానవనం (1987)
5.నందాదేవి, వాలీ ఆఫ్ ఫ్లవర్స్ నేషనల్ పార్క్ (1988)
6.పశ్చిమ కనుమలు (2012)
7.కాంచన్‌జంగ్ జాతీయ ఉద్యానవనం (2016)లు ఉన్నాయి.

# బంగారం... లకారం

బంగారం ధరలు కొత్త ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. బుధవారం పది గ్రాముల పసిడి ధర రూ.98,000 మార్క్‌ను దాటింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,650 పెరిగి రూ.98,100 కి చేరుకుంది. మొత్తానికి పసిడి ధర లక్షకు చేరువ అవుతోంది. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య యు ద్ధం పెరుగుతుండడంతో ప్రపంచ వ్యాప్తం గా బంగారం సురక్షితమై పెట్టుబడిగా భావించి ఇన్వెస్ట్ చేస్తున్నారు. పెరుగుతున్న బంగారం ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మరికొద్ది రోజుల్లో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతున్న క్రమంలో గోల్డ్ రేటు సరికొత్త రికార్డులను నమోదు చేస్తుండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. బంగారం ధర ఇదే రీతిలో పెరుగుతూ పోతే రాబోయే ఐదారు నెలల్లో రూ.లక్షన్నరకు చేరడం ఖాయమని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.బంగారం ధరలు భారీగా పెరగడానికి ప్రధాన కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలు, అమెరికా, చైనా మధ్య అంతకంతకూ పెరుగుతున్న టారిఫ్ యుద్ధం కారణంగా గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయి. అధిక సుంకాలు, వస్తువులు, ఖనిజాల ఎగమతులపై ఆంక్షల ఫలితంగా అమెరికాలో టెక్ కంపెనీల షేర్లు, ప్రధాన సూచీలు నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా డాలర్ సూచీ 100 కంటే దిగువకు చేరడంతో సురక్షితమని భావించి బంగారం, వెండిపైకి పెట్టుబడులు తరలి వస్తున్నాయి. మరోవైపు అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గిస్తారనే అంచనాలూ బంగారం ధర పెరిగేందుకు దోహదం పడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ ప్రకారం, నాడు 99.9 శాతం స్వచ్ఛత 10 గ్రా ముల బంగారం ధర రూ.96,450 కి చేరుకుంది. అయితే ఈ నెల 11న ఒక్క రోజే పసిడి ధర దాదాపు రూ.6,250 పెరిగింది. బుధవారం పది గ్రాముల పసిడి ధర మరుసటి రోజు రూ.1,650 పెరిగి రూ. 97,650కి చేరుకుంది. ఎంసిఎక్స్ మార్కెట్ల లో జూన్ డెలివరీకి గోల్డ్ ఫ్యూచర్ రూ. 1,984 (2.12 శాతం) పెరిగి రూ. 95,435కి చేరుకుంది. ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విపి అనలిస్ట్ జతీన్ త్రివేది మాట్లాడుతూ, మరోసారి బం గారం ధర గణనీయమైన వృద్ధిని సాధించిం ది.సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో కామెక్స్ గోల్డ్ 3,300 డాలర్లను దాటిందని అన్నారు. మరోవైపు కిలో వెండి ధర రూ.1900 పెరిగి రూ.99,400 కి చేరుకుంది. మంగళవారం నాడు కిలో వెం డి ధర రూ.97,500 గా ఉంది. జనవరి 1 నుంచి చూస్తే బంగారం దాదాపు రూ. 18,710 (23.56 శాతం) పెరిగింది. జనవరిలో ఈ బంగారం పది గ్రాముల ధర రూ.79,390 గా ఉంది. అదే సమయంలో వెండి ధర కూడా రూ.10,558 పెరిగి కిలో కు రూ.86,017 నుంచి రూ.99,000కి చేరుకుంది. ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధర రూ.1.10 లక్షలకు చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అ మెరికా, చైనా మధ్య పెరుగుతున్న వాణి జ్య యుద్ధం, మాంద్యం భయాల కారణంగా ఈ సంవత్సరం బంగారం ఔన్సుకు 3,700 డాలర్లకు చేరుకోవచ్చు. విదేశీ పెట్టుబడి బ్యాంకు గోల్డెన్ శాచ్స్ ఈ అంచనాను విడుదల చేసింది. అంతర్జాతీయ ధరల ప్రకారం లెక్కిస్తే, భారతదేశంలో 10 గ్రా. బంగారం ధర రూ.1.10 లక్షల వరకు పెరగవచ్చు.పెట్టుబడిదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్, ద్రవ్యోల్బణ ఆందోళనలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ మాంద్యం వచ్చే ప్రమాదం పెరగడం వంటి కారణాల వల్ల ఇప్పటికే బంగారం కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది. ఇటీవలి ధరల హెచ్చుతగ్గులు, స్థూల ఆర్థిక సంకేతాలు బంగారం ధర బుల్లిష్ ట్రెండ్‌కు దారితీస్తున్నాయని గోల్డ్‌మన్ సాచ్స్, యూబిఎస్ తెలిపాయి. సెంట్రల్ బ్యాంక్ కొనుగోళ్లు పెరగడం, సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ పెరగడం, పరిమిత సరఫరా సౌలభ్యం బంగారం ధరల పెరుగదలకు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.అమెరికా వాణిజ్య సుంకాల చర్యల కారణంగా ఈ నెల ప్రారంభంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టి.. ఆ తర్వాత భారీగా పెరిగాయి. భారతీయ మార్కెట్లో బంగారం ధర లక్ష మార్క్ చేరువగా వచ్చింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఔన్స్ 4,500 డాలర్లు ధర ఉండవచ్చునని గోల్డ్‌మన్ సాచ్స్ చెబుతోంది. ఇదే జరిగితే దేశీయంగా తులం బంగారం ధర రూ.1.25 లక్షలకు చేరడం ఖాయమని అంచనా వేసింది.యూబీఎస్ కూడా బంగారం ధరలపై అంచనాలను వెల్లడించింది. ఈ ఏడాదిలో బంగారం ధరలు ఔన్సుకు 3,500 డాలర్లకు పెరుగుతాయని అంచనా వేసింది. పెరుగుతున్న సుంకాల అనిశ్చితి, బలహీనమైన ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణం, భౌగోళిక-రాజకీయ నష్టాలు కారణాలుగా తెలిపింది. మార్కెట్లో విస్తృత స్థాయిలో బంగారానికి భారీ డిమాండ్ ఉన్నప్పటికీ ధరల పెరుగుదలకు ఇంకా అవకాశం ఉందని యూబీఎస్ తెలిపింది.

ట్రేడ్ వార్ మరింత ఉధృతమైతే.. బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు మాత్రం అంచనా వేస్తున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ సైతం బంగారం ధరలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతోంది. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించడంతో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి.మదుపరులు సైతం పెట్టుబడుల కోసం పసిడి వైపు మొగ్గుచూపుతున్నారు. దాంతో బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు అమాంతం పెరిగిపోయాయి. టారిఫ్‌ల నుంచి చైనా మినహా అన్ని దేశాలకు 90 రోజులపాటు రిలీఫ్ అందించడంతో ఈక్విటీ మార్కెట్లు సైతం నెమ్మదిగా తేరుకుంటున్నాయి.పసిడి ధరలపై 2025లో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనాలను మూడుసార్లు సవరించింది. తొలుత ఔన్స్ 3,300 డాలర్లుగా అంచనా వేయగా ఆపై 3,700 డాలర్లు, ఇప్పుడు 4,500 డాలర్లు అంటూ అంచనా వేసింది.

# ప్రతిపక్షాలకు లోకేష్..మోడల్

విజయవాడ, ఏప్రిల్ 17,రాజకీయాల్లో ఎత్తు పల్లాలు ఉంటాయి. గెలుపోటములు కూడా ఉంటాయి. ఇవన్నీ పార్టీలకు వర్తిస్తాయి. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో అందరికీ తెలిసిందే. 2014 వరకు ఆ పార్టీ హవా నడిచింది. అటు తరువాత బిజెపి శకం ప్రారంభం అయింది. వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చింది బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ. అయితే ఇప్పటికీ బీజేపీ హవా నడుస్తూనే ఉంది. అయితే ఇది ఎల్లకాలం ఉంటుందని చెప్పలేం. మొన్నటి వరకు తెలంగాణలో అధికారంలో ఉంది బిఆర్ఎస్. కానీ సార్వత్రిక ఎన్నికల్లో బోణీ కొట్టలేకపోయింది. ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని బలంతో ఉండేది. కానీ మొన్నటి ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అంతెందుకు మొన్నటి వరకు ఫెయిల్యూర్ నాయకుడిగా ఉన్నారు నారా లోకేష్. అటువంటి నేత ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో యువ నేతలకు ఇన్స్పైర్ చేసే విధంగా మారారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. ఇబ్బందులను అధిగమించి నిలబడగలిగారు.ఒకప్పుడు లోకేష్ ఒక నాయకుడేనా అనే పరిస్థితి ఉండేది. ఆయన సమర్థతపై అందరిలోనూ అపనమ్మకం ఉండేది. సొంత పార్టీ నేతలే అనుమానించేలా ఉండేది. రాజకీయ ప్రత్యర్థులు అయితే అవమానాలతో రెచ్చిపోయేవారు. కానీ ఇప్పుడు ఆయన పరిస్థితి మారింది. తాను ఒక నాయకుడిగా నిరూపించుకున్నారు. పాలకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఓ పార్టీ భావి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకునే పనిలో ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే లోకేష్ కు మైనస్ లు కంటే ప్లస్ లే ఎక్కువగా ఉంటున్నాయి.తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత ఇప్పుడు నారా లోకేష్ ను ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ. అందుకే ఇప్పుడు ఆ పార్టీని బలోపేతం చేయడానికి కుటుంబ సభ్యులంతా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో కవిత ఇటీవల సంచలన ప్రకటనలు చేస్తున్నారు. పింక్ బుక్ రాసుకుంటున్నానని.. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అందరి లెక్కలు తేల్చుతానని హెచ్చరిస్తున్నారు. తాను తన తండ్రి కెసిఆర్ మాదిరిగా మంచి దానిని కాదని.. తాను ఒక రౌడీ అని చెబుతున్నారు. అచ్చం 2024 ఎన్నికల కు ముందు నారా లోకేష్ చెప్పిన మాదిరిగానే కవిత కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా కవిత చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. లోకేష్ కు కాపీ కొడుతున్నారు అని కామెంట్స్ వినిపిస్తున్నాయి.2019లో అధికారంలోకి వచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అంతులేని విజయంతో ఆ పార్టీ టిడిపి అంతు చూడాలని భావించింది. కేసులతో భయపెట్టింది. అరెస్టులతో ఉక్కు పాదం మోపింది. ఆ సమయంలోనే నారా లోకేష్ పాదయాత్ర చేశారు. రెడ్ బుక్ అంటూ కొత్త ప్రకటన చేశారు. అన్ని ఆ బుక్ లో రాసుకుంటున్నానని.. తప్పకుండా దీనిపై చర్యలు ఉంటాయని చెప్పారు. చెప్పిన మాదిరిగానే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను టార్గెట్ చేస్తున్నారు. తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. గతంలో టిడిపి విషయంలో తప్పులు చేసిన ఏ వైసీపీ నేతను విడిచి పెట్టడం లేదు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండే వారికి లోకేష్ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే కవిత తీవ్రస్థాయిలో లోకేష్ మాదిరిగా హెచ్చరికలు పంపారు. తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ అవుతోంది.

## సురేష్ హత్య కేసులో నిందితుల అరెస్టు

నల్గొండలో సంచలనం సృష్టించిన మణికంఠ కలర్ ల్యాబ్ యజమాని సురేశ్ హత్య కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు.ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన రిటైర్డ్ ఎక్సైజ్ సీఐతో సహా నలుగురు నిందితులను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఈ హత్యకు గల కారణాలను, నిందితుల వివరాలను మీడియాకు తెలియజేశారు.ఏప్రిల్ 11వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో నల్లగొండలోని రామగిరి ప్రాంతంలోని గీతాంజలి అపార్ట్మెంట్లో ఉన్న మణికంఠ కలర్ ల్యాబ్లో గద్దపాటి సురేశ్ దారుణ హత్యకు గురయ్యాడు. ఫోటోలు ప్రింట్ కావాలని చెప్పి లోపలికి వెళ్లిన దుండగులు, సురేశ్పై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి గొంతు కోసి పరారయ్యారు.

ఈ హత్య కేసులో పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారిలో ప్రధాన నిందితుడు రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ మాతరి వెంకటయ్య. అతని కుమార్తె సంసారం నాశనం కావడానికి కారణం తన అల్లుడి అన్న గద్దపాటి సురేషే నని వెంకటయ్య భావించాడు.దీంతో నరేష్ మామ మరియు నరేష్ భార్య గద్దపాటి ఉమా మహేశ్వరితో కలిసి సురేశ్ను హత్య చేయించాలని పథకం వేశాడు. ఇందుకోసం గతంలో నేవీలో పనిచేసి రిటైర్డ్ అయిన స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీకి చెందిన చిక్కు కిరణ్ కుమార్ ఏ అ.ఐ. కుమార్ మరియు అతని తమ్ముడు ముషం జగదీష్కు సుపారీ ఇచ్చాడు.

మాతరి వెంకటయ్య అల్లుడు నరేష్ మరో స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయని పోలీసులు ధ్రువీకరించారు.. దీనికి కారణం నరేష్ అన్న అయిన సురేషే నని వెంకటయ్య నమ్మాడు. సురేష్ను అంతమొందిస్తే తన అల్లుడు మారుతాడని దురాలోచనతో కిరణ్ కుమార్ను సంప్రదించాడు. సురేష్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నాడని తెలుసుకున్న వెంకటయ్య, ఉమా మహేశ్వరి ఇద్దరూ కలిసి సురేష్ను హత్య చేయించాలని నిర్ణయించుకున్నారు. కిరణ్ కుమార్ రూ. 15 లక్షలకు సుపారీకి ఒప్పుకొని రూ. 2 లక్షలు అడ్వాన్స్ తీసుకున్నాడు. తన పథకంలో భాగంగా కిరణ్ కుమార్ తన బంధువు జగదీష్ను రూ. 3 లక్షలకు ఒప్పించి హత్యలో భాగస్వామిని చేశాడు. నెల రోజులుగా నిందితులు నల్లగొండలో సురేశ్ కదలికలపై నిఘా ఉంచారు.

ఏప్రిల్ 11వ తేదీ చెరువుగట్టు వద్ద జగదీష్తో కలిసి రాత్రి 10:20 గంటలకు సురేశ్ కలర్ ల్యాబ్కు చేరుకున్నారు. ఫోటోలు ప్రింట్ కావాలని అడగగా, సుదేశ్ రేపు రమ్మనడంతో అర్జెంట్గా కావాలని మాటల్లో పెట్టి పనిలో నిమగ్నమవ్వగానే అతనిపై కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. అనంతరం బైక్పై చెరువుగట్టుకు వెళ్లి రక్తపు మరకలున్న బట్టలు, కత్తులు కారులో పెట్టుకుని ముసి వాగు సమీపంలో పడేసి హైదరాబాద్ పారిపోయారు.

ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ 2 టౌన్ సీఐ రాఘవరావు, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, నల్లగొండ 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి త్వరితగతిన ఛేదించారు. జిల్లా ఎస్పీ ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించారు.

# నడ్డా వారసుడి కోసం కసరత్తు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, (న్యూస్ పల్స్) భారతీయ జనతా పార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ముందు కీలక రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాల్సి ఉంది ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు అధ్యక్షులు ప్రకటించినప్పటికీ సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయితే తప్ప జాతీయ అధ్యక్షుడి ఎన్నిక సాధ్యం కాదు. సామాజిక సమీకరణాలు, సీనియారిటీ సమర్థత, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండే నేతకు జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి. నూతన అధ్యక్షుడి ఎంపిక పార్టీ సంస్థాగత నిర్మాణానికి కొత్త దిశను ఇవ్వడంతోపాటు రాబోయే శాసనసభ ఎన్నికల వ్యూహంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణ, కర్ణాటకలో సొంతంగా పాగా వేయాలని చూస్తున్న అధిష్ఠానం ఆచితూచి అధ్యక్ష ఎంపికపై నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సలహాలు సూచనలు ,రాజకీయ పరిస్థితులు, సామాజిక సమీకరణాల ఆధారంగా రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తిచేయనుంది.నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో సంస్థాగత మార్పులు, ఎన్నికల వ్యూహాలపై పెద్ద ప్రభావం చూపవచ్చు. అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఏప్రిల్ సగం గడిచినప్పటికీ ఇంకా ఎన్నిక జరగలేదు. అధ్యక్షుడి ఎంపికలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే నాయకుడికి ప్రాధాన్యత ఇస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నూతన అధ్యక్షుడు వచ్చిన తర్వాత 50 శాతం జాతీయ ప్రధాన కార్యదర్శులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. దీంతో పాటు, కొత్త అధ్యక్షుడి బృందంలో యువ నాయకులకు ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇవ్వవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం నుంచి కొంతమంది నాయకులను పార్టీ సంస్థాగత వ్యవహారాల్లోకి తీసుకునే అవకాశం ఉంది.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రస్తుతం పలువురు నాయకుల పేర్లు రేసులో ఉన్నాయి. ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్ కుమార్, రఘునందన్ రావు, రామచంద్రరావు, డీకే అరుణ, మురళీధర్ రావు, పాయల శంకర్, చింతల రామచంద్రా రెడ్డి సహా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జి.కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉండగా కేంద్ర మంత్రిగా బిజీగా ఉండటం వల్ల రాష్ట్రంలో పార్టీని నడిపించేందుకు కొత్త నాయకుడి అవసరం ఉందని పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికపై బీజేపీ అధిష్ఠానం పరిశీలకులతో అభిప్రాయాలని సేకరించింది. నాయకుల మధ్య అంతర్గత పోటీ, ఫిర్యాదుల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. అధిష్టానం ఒకరిని అధ్యక్షుడిగా నిర్ణయించి మెజారిటీ జిల్లా అధ్యక్షులు చేత నామినేట్ చేయించి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసి అధికారికంగా అధ్యక్షుడు ప్రకటన పూర్తి చేస్తుంది. అధ్యక్ష పదవి ఎంపిక తెలంగాణలో బీజేపీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల వ్యూహానికి కీలకం. అధిష్ఠానం ఈ విషయంలో రెండు మూడు రోజుల్లో స్పష్టతనిచ్చే అవకాశం ఉంది.బీసీ సామాజికవర్గం.. తెలంగాణాలో పాపులారిటీ.. సహా రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టాలంటే ఈటలరకు అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేసులో ఉన్న నేతలు సైతం ఈటల రాజేందర్‌కు అధ్యక్ష బాధ్యతలు ఇస్తే తమకు అభ్యంతరం లేదని అధిష్టానానికి తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే అనేక సందర్భాల్లో పక్క పార్టీల నుంచి వచ్చిన వారిని అధ్యక్షులు చేసిన సందర్భాలు ఉన్నాయి.

ఇటీవల తమిననాడు అధ్యక్షుడిగా నైనార్ నాగేంద్రన్‌ను అధ్యక్షుడిగా ప్రకటించారు. పక్కన ఉన్న ఏపీలో పురంధేశ్వరి, కన్నా లక్ష్మి నారాయణలను అధ్యక్ష పీఠం ఎక్కించిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సైతం ఎవరిని అధ్యక్షుడు చేసినా తనకు అభ్యంతరం లేదని చెప్పినట్లు సమాచారం.ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రంలో మంత్రివర్గంలో స్థానం రాకపోవడంతో ప్రస్తుతం ఉన్న పురంధేశ్వరిని మరోసారి కొనసాగించే అవకాశం ఉంది. పురంధేశ్వరి స్థానంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు పలువురు నేతలు రేసులో ఉన్నారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్యేలు పార్ధ సారధి, సుజనా చౌదరి ముందు వరుసలో ఉన్నారు. సామాజిక సమీకరణాలు పార్టీ బలోపేతం లక్ష్యంగా ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక ఉండబోతున్నట్లు తెలుస్తోంది

# 17 సిటీ శివార్లలో ఆక్రమణలు..అమ్మకాలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 17, హైదరాబాద్ నగర శివారుల్లోని జవహర్‌నగర్ ప్రాంతంలో భూ ఆక్రమణల పర్వం మళ్లీ మొదలైంది. విలువైన ప్రభుత్వ భూములను కొందరు అక్రమార్కులు కబ్జా చేసి.. పేద ప్రజలను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) అధికారులు రంగంలోకి దిగి.. జరిగిన ఆక్రమణలను తొలగించారు. కేవలం కంచెలు వేయడమే కాకుండా.. ఏకంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇంత జరుగుతున్నా సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారనే అనుమానంతో వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు.ఈ అక్రమార్కుల వలలో అమాయక పేదలు, మధ్యతరగతి ప్రజలు చిక్కుకుంటున్నారు. తక్కువ ధరకే 80, 100 గజాల స్థలాలు ఇస్తామని ఆశ చూపిస్తున్నారు. ప్రాంతాన్ని బట్టి ఒక్కో స్థలానికి రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. మొదట భూమిని చదును చేసి, తాత్కాలికంగా షెడ్లు వేసి వాటికి తప్పుడు ఇంటి నంబర్లు రాస్తున్నారు. జీహెచ్‌ఎంసీ నుంచి నిజమైన ఇంటి నంబర్ వచ్చిందని నమ్మబలుకుతూ.. నోటరీ ద్వారా అమ్మకాలు జరుపుతున్నారు. అధికారులు కూల్చివేతలు చేపట్టిన సమయంలో.. అప్పటికప్పుడు కోర్టు నుంచి స్టే ఆర్డర్లు తెచ్చుకుంటున్నారు. ఇలా దాదాపు 300 ఎకరాల్లో పక్కా ఇళ్లు వెలిశాయి. మరో 500-600 ఎకరాల్లో ఇదే తరహా కేసులు కోర్టులో నడుస్తున్నాయి.ఈ భూములను రక్షించడానికి హెచ్‌ఎండీఏ అధికారులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. కోర్టు కేసులు లేని 12, 107 సర్వే నంబర్లలోని 750 ఎకరాలకు ఇనుప కంచె వేయడానికి దాదాపు రూ.7 కోట్లు ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయింది. అక్రమార్కులు ఏదో ఒక లొసుగును పట్టుకుని మళ్లీ చొరబడుతూనే ఉన్నారు

# భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం.

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**
**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు.**
**భూభారతి చట్టంలో రెండు అంచల అప్పిల్ వ్యవస్థ ఏర్పాటు.**








**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టంపై రైతులకు ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.

బోయినపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

భూభారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులు, ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూభారతి ( రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ ) చట్టం2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఈనెల 17వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వివరించారు.

భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూభారతి చట్టం ప్రకారం అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని, రెవిన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పిల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు అవసరం లేకుండా అప్పిల్ వ్యవస్థకు అవకాశం కల్పించారని కలెక్టర్ స్పష్టం చేశారు.

అప్పిల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చాని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ప్లే చేస్తామని వెల్లడించారు.

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించినందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని పేర్కొన్నారు.

భూభారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు.. ఎన్ని రోజులలో పరిష్కరించాలి.. అది పరిష్కారం కాకుంటే ఎలాఅప్పిల్ కు వెళ్లాలని, దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఈ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవిన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని తెలిపారు.

పెండింగ్లో ఉన్న సాదా బైనామ పరిష్కారం కోసం భూభారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పి ఓ టి, ఎల్ టి ఆర్, ఫీలింగ్ చట్టాల ఉల్లంఘన లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుము వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసుబుక్ జారీ చేస్తారని అన్నారు.

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకేరోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనక, బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంపు డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్ట సమర్పించాలని తెలిపారు.

వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సక్రమిస్తే తాసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల మ్యుటేషన్ చేస్తారని,

ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూభారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆధారాలను పరిశీలించి రెవిన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ లో అప్పిలు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

భూభారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యుటేషన్ కోసం 2500 ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తులపై తాసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయలు ఫీజుతో పాసుబుక్ జారీ చేస్తారని అన్నారు.

అనంతరం పలువురు రైతుల అనుమానాలను,సందేహాలను, నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, రాధా బాయ్, తాసిల్దార్ నారాయణరెడ్డి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన, పుట్టు వెంట్రుకలుతీయు కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజాబలం)** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తురక రవి– శృతి దంపతుల కుమారుడు చి. జస్వంత్ నరసింహ కు పుట్టు వెంట్రుకలు తీసి, అన్నప్రాసన మరియు కూతురు చి. సాత్విక శ్రీ కు చెవులు కుట్టించుట వేడుకలు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఇష్టా గోష్టి కార్యక్రమంలో అభిమానులనుద్దేశించి మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఏనాడూ చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కొరకు అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిందని, తాత్కాలిక ప్రయోజనాలకు కాకుండా శాశ్వతంగా నిలిచిపోయేటట్లుగా భూభారతి, బిసి కులాల రిజర్వేషన్ల గణన, ఎస్సీ వర్గీకరణ లాంటి కార్యక్రమాలు తోపాటు రేషన్ కార్డులపై పేదలకు ఉచితంగా సన్న బియ్యం, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్రామాలలోని ప్రతి ఇంటికి దాదాపు ఉచిత కరెంటు, పేదవాడి ఇంటి నిర్మాణం కోసం ఉచితంగా ఐదు లక్షల రూపాయలు, గ్యాస్ సబ్సిడీ ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏ లక్ష్యం కోసం అయితే పని చేసిందో, అదే కాంగ్రెస్ బ్రాండ్ ను, పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని, ప్రతిపక్షాలు చేసే అనవసరమైన రాద్ధాం తాలను, విమర్శలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని, పేదల పక్షాన ఎప్పటికీ నిలిచే కాంగ్రెస్ పార్టీని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్ మేకపోతుల మహేష్, చల్ల మల్లయ్య, బండి లక్ష్మినర్సు,బోడేపూడి రాజా,తమ్మిశెట్టి రవి,తురక నవీన్, చల్ల రామక్రిష్ణ,చిలమర్తి ఉపేందర్,తురక నాగేంద్రబాబు,మంజల చిరంజీవి,చల్ల రాంబాబు,నరేష్ మరియు బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి పై అవగాహన కార్యక్రమం






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి 2025 సదాశివపేట తహసీల్దార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు.తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ భూ భారతి 2025 చట్టాన్ని సదాశివపేట మండలంలో ప్రారంభించటం సంతోషంగా ఉందని భూ భారతి చట్టాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు,అనంతరం రెవిన్యూ డివిజన్ అధికారి రవీంధర్ రెడ్డి భూ భారతి 2025 చట్టం గురించి క్లుప్తంగా వివరించారు,టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణీ పోర్టల్ వలన చాలా మంది రైతులు ఇబ్బందులకు గురయ్యరు అని ఈ భూ భారతి 2025 చట్టం ప్రతి రైతుకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు,జిల్లా కలెక్టరు వల్లూరి క్రాంతి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా,ఇప్పుడు అదే పోర్టల్ ను భూ భారతి 2025 చట్టం అమలు చేయాలని పైలెట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,భూ సమస్యలపై 3 అంచెల పిర్యాదు,తహసీల్దార్, రెవిన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టరు వరకు పిర్యాదు పిర్యాదు చేసే అవకాశం ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిడీసి చైర్మన్ గడిల రాంరెడ్డి, రైతు సంఘాల నాయకులు పలు సలహాలు సూచనలు చేసారు,ఈ కలెక్టర్ వల్లూరి క్రాంతి,టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,సిడీసి చైర్మన్ గడిల రాంరెడ్డి,కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) , మాధురి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, రెవెన్యూ డివిజన్ అధికారి రవీంధర్ రెడ్డి,స్థానిక సదాశివపేట మండల తహసిల్దార్ సరస్వతి, అత్మకమిటి ఛైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటి చైర్మన్ సదాకుల కుమార్,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంది క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు సిద్ధాన్న,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు రెడీ అవుతున్న కవిత



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఏప్రిల్ 17, రాజకీయాల్లో ఓ సక్సెస్ ఫార్ములా ఉంటుంది. ఓ ఫార్మాట్ ఉంటుంది. ఆ ఫార్ములా, ఫార్మాట్‌లలో ఎవరైనా ప్రయత్నిస్తే.. విజయం సాధిస్తే.. అదే దారిని మరికొందరు ఎంచుకుంటారు. ఏపీలో నారా లోకేష్ అనుసరించిన ఫార్ములా, ఫార్మాట్‌ను ఇప్పుడు తెలంగాణలో కవిత ఎంచుకుంటున్నారు. ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ రెడ్ బుక్ అని ఓ పుస్తకం పట్టుకుని ప్రచారం చేశారు. అందులో చట్టాన్ని ఉల్లంఘించిన వారి పేర్లు రాశానని అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటానని చెప్పేవారు. చర్యలు తీసుకోరేమో అన్న డౌట్ వద్దని చంద్రబాబు మంచి వారే కానీ తాను మాత్రం మూర్ఖుడినని చెప్పేవారు. ఈ మాటలు క్యాడర్ మనసుల్లోకి వెళ్లిపోయాయి. ఆయన ఇమేజ్ పెరిగింది. విజయం కూడా లభించింది. ఇప్పుడు తెలంగాణలో కల్వకుంట్ల కవిత కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారు. ఇలాంటి రాజకీయమే చేస్తున్నారు. కవిత తమ పార్టీ రంగు అయిన పింక్ బుక్ పేరుతో రాజకీయం చేస్తున్నారు. అలాగే కేసీఆర్ మంచోడే కానీ.. తాను కాస్త రౌడీ టైప్ అని స్వయంగా చెప్పుకున్నారు. తెలంగాణ రాజకీయాలు ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయిన సూచనలు కనిపిస్తున్నాయి. కవిత తమ పార్టీ నేతలకు భరోసా ఇవ్వడానికి, ధైర్యం చెప్పడానికి? కాంగ్రెస్ నేతలను బెదిరించడానికి లోకేష్ చూపిన మార్గాన్ని ఎంచుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కవిత ప్రకటన వైరల్ గా మారింది. బీఆర్ఎస్ సభకు వెళ్తే ఊరుకునేది లేదని హెచ్చరికలు వస్తున్నాయని పార్టీ నేతలు ఆమెకు చెప్పడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. గతంలో లోకేష్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని కొంత మంది గుర్తు చేసుకుంటున్నారు. లోకేష్ తరహా రాజకీయం చేస్తున్న కవిత.. పాదయాత్ర ఆలోచన కూడా చేస్తే బాగుంటుందని బీఆర్ఎస్ నేతసలు అనుకుంటున్నారు. అయితే ఇప్పటికే కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. వచ్చే ఏడాది ఆయన పాదయాత్ర ఉంటుంది. అందుకే కవిత ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరకూ అంటే తనకు బాధ్యత ఇచ్చిన జిల్లా వరకూ పాదయాత్ర చేసే ఆలోచన చేయవచ్చని అంచనా వేస్తున్నారు. లోకేష్ ఫార్ములా మొత్తానికి అందర్నీ ఆకట్టుకుంటోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ నేతలకు హెచ్చరించారు. తాము పింక్ బుక్ లో అన్ని పేర్లు నమోదు చేసుకుంటున్నామని, అధికారుల నుంచి రాజకీయ నేతల పేర్ల వరకూ నమోదు చేసుకుంటున్నామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తమ పార్టీ కార్యకర్తలను, నేతలను వేధించిన వారిని వదిలపెట్టే ప్రసక్తి లేదని కవిత హెచ్చరించారు. రజతోత్సవ సభకు... వరంగల్ లో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసిందని, ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటామని తెలిపారు. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదన్న కవిత బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదని ఎంఎల్సీ కవిత వ్యాఖ్యానించారు

# ఎంపీల్లో చామాల ఫస్ట్... రఘువీర్ లాస్ట్

నల్గొండ, ఏప్రిల్ 17, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ సమావేశాలు కీలకమైనవి. ఇవి చట్టాలను రూపొందించడానికి, ప్రభుత్వం జవాబుదారీతనాన్ని కలిగి ఉండటానికి, ప్రజల సమస్యలను చర్చించటానికి పార్లమెంట్ ముఖ్య వేదిక. పార్లమెంట్ సమావేశాలలో దేశంలోని ముఖ్యమైన సమస్యలు, సామాజిక అంశాలు, ఆర్థిక పరిస్థితులు, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయాలపై సభ్యుల మధ్య చర్చలు జరుగుతాయి. దీని ద్వారా ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రభుత్వ విధానాలు, చర్యలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. పార్లమెంట్ సభ్యులు సభ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనటంతో పాటు చట్టాలు రూపొందించడం, ప్రభుత్వ విధానాలపై చర్చించడం వంటి ముఖ్యమైన విధులను నిర్వర్తించడం చాలా ముఖ్యం.తెలంగాణ నుంచి 17 మంది ఎంపీలు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి 8 మంది ఎంపీలు, బీజేపీ నుంచి 8 మంది, ఎంఐఎం నుంచి ఒకరు ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అయితే పార్లమెంట్ సమావేశాలకు తెలంగాణ ఎంపీల హాజరు శాతం, అడిగిన ప్రశ్నలు, చర్చల్లో పాల్గొనటంపై ఆసక్తికర వివరాలు వెల్లడయ్యాయి. జూన్ 2024 నుంచి 4 ఏప్రిల్ 2025 మధ్య పార్లమెంట్ సమావేశాలకు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి 100 శాతం హాజరయ్యారు.ఆ తర్వాత బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి 95 శాతం హాజరు నమోదు చేశారు. మరో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అత్యధికంగా 80 ప్రశ్నలు వేసి 91 శాతం సమావేశాలకు హాజరయ్యారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చర్చల్లో టాప్‌లో ఉన్నారు. ఆయన 21 చర్చల్లో పాల్గొన్నారు. నల్గొండ ఎంపీ రఘువీర్ అతి తక్కువ హాజరుతో పాటుగా.. తక్కువ ప్రశ్నలు, చర్చల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఎంపీల హాజరు శాతం, అడిగిన ప్రశ్నలు, పాల్గొన్న చర్చలు ఇలా..

చామల కిరణ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్): 79 ప్రశ్నలు, 100 శాతం హాజరు, 17 చర్చలు

రఘునందన్ రావు (బీజేపీ)– 46 ప్రశ్నలు, 97.05 శాతం హాజరు, 7 చర్చలు

కొండా విశ్వేశ్వర్ రెడ్డి (బీజేపీ)– 18 ప్రశ్నలు, 95.58 శాతం హాజరు, 6 చర్చలు

అసదుద్దీన్ ఒవైసీ (ంఐఎంఐ): 54 ప్రశ్నలు, 92.64 శాతం హాజరు, 21 చర్చలు

మల్లు రవి (కాంగ్రెస్): 28 ప్రశ్నలు, 92.64 శాతం హాజరు, 10 చర్చలు

గోడం నగేష్ (బీజేపీ)– 40 ప్రశ్నలు, 92.64 శాతం హాజరు, 4 చర్చలు

ఈటల రాజేందర్ (బీజేపీ) –80 ప్రశ్నలు 91.17 శాతం హాజరు, 9 చర్చలు

వంశీ కృష్ణ ( కాంగ్రెస్)– 31 ప్రశ్నలు, 89.70 శాతం హాజరు, 7 చర్చలు

డి.కె. అరుణ (బీజెపి)– 73 ప్రశ్నలు 88.23 శాతం హాజరు, 14 చర్చలు

అరవింద్ ధర్మపురి (బీజేపీ)– 59 ప్రశ్నలు, 88.23 శాతం హాజరు, 2 చర్చలు

సురేష్ షెట్కార్ (కాంగ్రెస్) 62 ప్రశ్నలు, 86.76 శాతం హాజరు , 5 చర్చలు

రఘురామ్ రెడ్డి (కాంగ్రెస్)– 56 ప్రశ్నలు, 85.29 శాతం హాజరు, 9 చర్చలు

# దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో బెదిరిస్తున్నవా మోడీ నీ అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు...సత్యం శ్రీరంగం

## ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు,సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీలను లక్ష్యంగా చేసుకున్నారు...




**కూకట్పల్లి (ప్రజా బలం)ఏప్రిల్ 17:** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడానికి నిరసనగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఇడి కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుంది. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ.ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీని, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు. వాస్తవం ఏమిటంటే,12 సంవత్సరాల నాటి కేసులో, ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని. ఆ కేసులో ప్రభుత్వం మనీలాండరింగ్ అభియోగం మోపింది, అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, ఇవ్వలేదు, ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదు అనే కేసులో బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తోంది. ఒక్క ఆస్తి కూడా బదిలీ చేయబడలేదు. యంగ్ ఇండియన్ అనేది లాభాపేక్షలేని సెక్షన్ 25 కంపెనీ, ఇది దాని వాటాదారులలో ఎవరికీ డివిడెండ్ లేదా జీతం చెల్లించదు. నెహ్రూ జీ దేశం కోసం మూడు వార్తాపత్రికలను ప్రారంభించారు నేషనల్ హెరాల్డ్, నవజీవన్ క్వామి ఆవాజ్. నెహ్రూజీ కాలంలో ప్రారంభమైన ఒక వార్తాపత్రిక క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది, కాంగ్రెస్ దానిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించింది, అందులో అవినీతి ఎక్కడ ఉంది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ తప్ప మరే ఇతర పార్టీపైనా వారు ఎందుకు కేసులు పెట్టరు బిజెపిలో చేరిన తర్వాత ఈడీ, సీబీఐ కేసులు నమోదైన వారికి ఏమైంది ఎన్నికేసుల్లో ప్రాసిక్యూషన్ జరిగింది దేశంలో ఎవరిపైన ఈడీ కేసులు ఉన్నాయో, వారు బీజేపీలో చేరిన వెంటనే వారి కేసులు మూసివేశారు. దీన్ని బట్టి చూస్తే ఈడీ ఒక చిలుక అని, అది బీజేపీ కోసం పనిచేస్తుందని తెలుస్తోంది. దేశం కోసం లెక్కలేనన్ని త్యాగాలు చేసిన కుటుంబంపై ఈడి చర్య తీసుకోవడం బిజెపి రాజకీయ ఎజెండా మరియు ప్రతీకార స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అధికార మత్తులో ఉన్న మోడీ ప్రభుత్వం, ఈడి ద్వారా ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోంది. పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరాధారమైన కేసులు మోపుతూ వారిని వేధిస్తున్నారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది ఇది ఎల్లకాలం నడవదు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేద్దాం అన్నారు.

# సి ఎస్ ఆర్ నిధులతో వైద్య పరికరాలు అందజేత

## ప్రతీ ఒక్కరూ సమాజ సేవ ఒక బాధ్యతగా భావించాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా ఉమా గౌరీ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 17:**కార్పొరేట్ సామాజిక బాధ్యత భాగంగా, చెన్నైలోని ఎం /ఎస్ కెరీర్ ట్రీ ఎచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్లోని యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియా (యూఎస్పీ) సహకారంతో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వినియోగం కోసండెలివరీ బెడ్లు,బేబీ వార్మర్లు,బయోకెమిస్ట్రీ ఎనలైజర్లు, సెల్ కౌంటర్ మెషీన్లు, వంటి వైద్య పరికరాలను అంతైపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోజిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా ఉమాగౌరీ కి పరికరాలను అందచేశారు.ఎం/ఎస్ కెరీర్ ట్రీ ఎచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియా (యూఎస్పీ) బృందం చేసిన కృషిని, వైద్య ఆరోగ్యశాఖకు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు డా ఉమా గౌరీ. ఈ కార్యక్రమంలో,అదనపు జిల్లా వైద్య మరియు అధికారి కీసర డివిజన్ డా సత్యవతి కార్యాలయం సూపరింటెండెంట్ మహమ్మద్ సలీం ఎన్ఎచ్ఎమ్ జిల్లా ప్రొగ్రమ్మె అధికారిని మంజుల రాజేశ్వర్ రెడ్డి తదితరులు పారగొన్నారు

## 17 తెలంగాణ హైకోర్టు...

## 100 పర్సెంట్ క్లియరెన్స్ రేట్..

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17**, తెలంగాణ హైకోర్టు అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఇండియా జస్టిస్ రిపోర్ట్ ? 2025 ప్రకారం.. ఇక్కడ నూరు శాతం కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ ఘనతతో తెలంగాణ హైకోర్టు దేశానికే ఆదర్శంగా నిలిచింది.ఈ అద్భుతమైన ఫలితానికి ముఖ్య కారణం ఏమిటంటే.. కోర్టు కార్యకలాపాలు మార్పు చెందడం. ఇదివరకు భౌతికంగా జరిగే విచారణల స్థానంలో ఇప్పుడు వర్చువల్ విధానం (ఆన్లైన్ పద్ధతి) అమల్లోకి వచ్చింది. నిపుణులు చెప్పిన దాని ప్రకారం.. కేసులను పూర్తిగా ఆన్లైన్లోనే పరిష్కరించడం.. అంటే డిజిటలైజేషన్ వైపు తెలంగాణ హైకోర్టు వేగంగా అడుగులు వేయడమే ఈ విజయానికి కారణం.అయితే ఈ విజయం అంత సులువుగా రాలేదు. ప్రారంభం నుండి ఎన్నో సవాళ్లను (అడ్డంకులను) ఎదుర్కోవాల్సి వచ్చింది. మొదట్లో కోర్టు పని ఆన్లైన్లో చేయాల్సి ఉంటుందని చెప్పగానే చాలామంది అంగీకరించలేదు. దీని వల్ల నిజంగా ఉపయోగం ఉంటుందా అని న్యాయమూర్తులు సందేహించారు. కానీ.. న్యాయవాదులకు ఆన్లైన్ విచారణల సామర్థ్యం.. వాటిని సులువుగా ఎలా ఉపయోగించవచ్చో తెలిసిన తర్వాత.. వారు దీనిని స్వీకరించడమే కాకుండా.. వినియోగించడంలో కూడా ముందుండటానికి సిద్ధమయ్యారు. కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలనే సంకల్పంతో చేపట్టిన పరిపాలనా చర్యలు ఈ డిజిటల్ మార్పును మరింత బలోపేతం చేశాయి.ఇంకా.. ప్రతిరోజు నమోదయ్యే కేసుల కంటే కూడా ముందుగా ఉన్న పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలనే నియమం కూడా అమల్లోకి వచ్చింది. హైకోర్టు , జిల్లా స్థాయిల న్యాయమూర్తులు ప్రతిరోజూ కొత్తగా దాఖలైన కేసుల కంటే ఎక్కువ కేసులను పరిష్కరించాలనే ఆదేశాన్ని కచ్చితంగా అనుసరించారు. దీని కోసం కేసుల నమోదు , పరిష్కారాలను రియల్ టైమ్లో తెలుసుకునే ఒక వ్యవస్థను అభివృద్ధి చేశారు. దీనితో కేసులు త్వరగా పరిష్కారం అవ్వడమే కాకుండా.. ప్రతి ఒక్కరూ తమ కేసులకు సంబంధించిన సమాచారాన్ని సులువుగా తెలుసుకునే వెసులుబాటు కల్పించడం ఒక అద్భుతమైన చర్యగా పేర్కొనవచ్చు.ఈ డిజిటల్ మార్పునకు ఒక ముఖ్యమైన ప్రేరణ ఏమిటంటే కోవిడ్-19 మహమ్మారి. అప్పటి ప్రధాన న్యాయమూర్తి రఘువేంద్ర సింగ్ చౌహాన్ దీనిని ఒక అవకాశంగా భావించారు. ఆయన కోర్టు వ్యవస్థను కాగితం లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోకి మార్చారు. 2020 నుంచే పిటిషన్లు, కౌంటర్లు, విచారణ , తీర్పు ప్రక్రియలు పూర్తిగా ఆన్లైన్లోనే ప్రారంభమయ్యాయి. ఆయన 15 సంవత్సరాలకు పైగా పెండింగ్లో ఉన్న క్రిమినల్ అప్పీల్స్ వంటి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రత్యేక బెంచ్లకు (ధర్మాసనాలకు) స్వయంగా నాయకత్వం వహిస్తూ.. విచారణలను చాలా వేగంగా పూర్తి చేశారు. నేడు తెలంగాణ హైకోర్టులో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నాటి ఒక్క క్రిమినల్ అప్పీల్ కూడా పెండింగ్లో లేదంటే.. ఇది ఆయన నిబద్ధతకు ఒక గొప్ప ఉదాహరణ అని న్యాయ నిపుణులు చెబుతున్నారు.మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, న్యాయమూర్తి చౌహాన్ అన్ని సదుపాయాలతో కూడిన 13 మొబైల్ వాన్ కోర్టులను ప్రారంభించి.. చాలా దుర్భరమైన, గిరిజన ప్రాంతాల్లో కూడా న్యాయం అందేలా చేశారు. న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది తమ అసాధారణమైన నిబద్ధతను చూపిస్తూ.. న్యాయవ్యవస్థ ఎలాంటి ఆటంకం లేకుండా సాగేందుకు తమ వేసవి సెలవులను కూడా స్వచ్ఛందంగా వదులుకున్నారు.తరువాత వచ్చిన ప్రధాన న్యాయమూర్తులు కూడా ఈ విధానాన్ని మరింత బలోపేతం చేస్తూ.. ముందుకు సాగారు. రిజిస్ట్రార్ జనరల్ ఎస్. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 30 లేదా 20 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న పాత కేసులకు ఎక్కువగా ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. వాటిలో చాలా వరకు కేసులు విచారణకు వస్తుండగా.. కొన్ని కేసులను కొట్టేస్తున్నామని అన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రతి నెలా సగటున 400 పాత కేసులను పరిష్కరిస్తోంది.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' సదస్సు.




భూ భారతీ పై అవగాహన కల్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి

**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, ఏప్రిల్, 17. ప్రజా బలం ప్రతినిధి :-** భూ భారతి చట్టం రైతుల పాలిట వరం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం తూప్రాన్ , మనోహరాబాద్ మండలంలోని నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూ భారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చినట్లు ఆయన వివరించారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ మాత చట్టం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించినట్లు తెలిపారు. భూమాత చట్టం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందని, ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా అయితే ఆధార్ కార్డు ఉందో భూములకు ప్రభుత్వం భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కూడా ఈ చట్టం ద్వారా అందించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని ఆయన సూచించారు. ఈ చట్టం ద్వారా జరుచేయనున్న పాసు బుక్కులో భూ మ్యాపి కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూఫ్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తహసిల్దార్ విజయలక్ష్మి, మనోహరాబాద్ మండల ఎమ్మార్వో , డిప్యూటీ తహసీల్దార్ ప్రభూ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, నాగరాజు, సంబంధిత రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## చౌటకూరు మండల తాసిల్దార్ గా అనుదీప్ బాధ్యతలు



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 17, ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని కొత్తగా ఏర్పడినటువంటి చౌటకూర్ మండలానికి తాసిల్దారుగా అనుదీప్, బాధ్యతలు స్వీకరించారు, జిల్లా పౌరసరపర విభాగంలో నాయబ్ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న అనుదీప్, చౌటకూర్ మండల తాసిల్దారుగా బదిలీపై వచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు, అదేవిధంగా ప్రభుత్వం అనుమతి లేకుండా ఎవరైనా మట్టిని తరలించిన, నిబంధనలకు వ్యతిరేకంగా ఏవైనా పనులు చేపట్టిన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

# బీటీ రోడ్డుకు శంకుస్థాపన



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17, ( ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని అందోల్ మండల పరిధిలోగల నాదులాపూర్ నుండి కోడేకల్ కు, బీటీ రోడ్డు వేయడం కొరకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాదులాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,డప్పు తుకారాం, మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని, ప్రతి పల్లెను అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఈ బీటి రోడ్డుకు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి, ప్రజలకు ఎన్నో ఉపాధి పతాకాలను ప్రవేశపెడుతూ, అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ, ఆర్థికంగానిలదొక్కుకోవడానికి, ఎంతగానో ఉపకరిస్తూ వస్తుందని, అందులో భాగంగా ప్రతి పల్లెకు బీటీ రోడ్లను కూడా వేయడం జరుగుతుందని, అదేవిధంగా నాదులాపూర్ నుండి కోడేకల్ వరకు బీటీ రోడ్డును వేస్తున్నందుకు ప్రజల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలుతెలియజేస్తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు డి తుకారం, పార్టీ యువజన నాయకులు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు జయపాల్, శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య, మల్లేశం, వీరప్ప,నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేము మంత్రులమే...

## వాళ్లకు, మాకు తేడా ఏంటీ...

కరీంనగర్, ఏప్రిల్ 17, తెలంగాణ మంత్రుల్లో హెలికాప్టర్ ఉపయోగించే విషయంలో భేదాభిప్రాయాలు వచ్చినట్లు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. హైదరాబాద్కు దూరంగా ఉన్న జిల్లాలకు వెళ్లేందుకు మంత్రులు హెలికాప్టర్ ఉపయోగిస్తున్నారు. అయితే కొంత మంది మంత్రులు మాత్రమే హెలికాప్టర్ ఉపయోగిస్తుండటం, మరికొందరికి హెలికాప్టర్ అందుబాటులో ఉండకపోవడంతో వారంతా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది.సాధారణంగా ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి ప్రభుత్వ హెలికాప్టర్ను ఉపయోగిస్తూ జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. సీఎం పర్యటన ఎక్కడా లేనప్పుడు, హెలికాప్టర్ ఖాళీగా ఉంటే మాత్రమే మంత్రులు దానిని ఉపయోగించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. కానీ అలా ఒక్క మంత్రికే కాకుండా ఇద్దరు ముగ్గురు మంత్రులు, ఉన్నతాధికారులు హైదరాబాద్కు దూరంగా ఉండే జిల్లాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు హెలికాప్టర్ ను ఉపయోగించుకునే అవకాశం ఉందని..అందుకు ప్రత్యేకంగా నిబంధనలంటూ ఏమీ లేవని అధికారులు చెబుతున్నారు.అయితే కొన్ని కీలక శాఖలు నిర్వర్తిస్తున్న మంత్రులు తరుచూ హెలికాప్టర్ ను ఉపయోగిస్తున్నారు. దూర ప్రాంతాలకే కాదు దగ్గర్లో ఉన్న జిల్లాలకు కూడా అందులోనే వెళ్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో విన్పిస్తోంది. నలుగైదుగురు మంత్రులు మాత్రమే రెగ్యులర్ గా హెలికాప్టర్ ను ఉపయోగించుకోవడం, మిగతా మంత్రులకు ఆ అవకాశం రాకపోవడంతో వారంతా కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది.ఓ మంత్రి ఐతే రంగారెడ్డి జిల్లా పర్యటనకు సైతం హెలికాప్టర్ ను వాడుతున్నారంటూ చర్చ నడుస్తోంది. కొంతమంది మంత్రులకు దూరంలో ఉన్న జిల్లాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లాల్సి వచ్చినా హెలికాప్టర్ ఇవ్వడం లేదని వాపోతున్నారట. పైగా నల్గొండ జిల్లా మంత్రులు మాత్రమే హెలికాప్టర్ వాడుతున్నారని.. అందులోను ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాత్రమే హెలికాప్టర్ను తెగ వాడేస్తున్నారని ఓ సీనియర్ మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట.అంతే కాకుండా కొంతమంది మంత్రులు ప్రైవేట్ కార్యక్రమాలకు, విందులకు సైతం హెలికాప్టర్ను వాడుతున్నారనే టాక్ సైతం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఈ వ్యవహారం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకెళ్తుందన్న అభిప్రాయం సైతం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో నల్గొండ మంత్రులకు మాత్రమే హెలికాప్టర్ భాగ్యం ఉందని తాజాగా మంత్రి దామోదర రాజనర్సింహ కామెంట్ చేయడంతో తెలంగాణ క్యాబినెట్లో మరోసారి గాలిమోటర్ రచ్చ మొదలైంది.అటు విపక్షాలు సైతం మంత్రుల హెలికాప్టర్ టూర్లపై విమర్శలు గుప్పిస్తున్నారు. కొంతమంది మంత్రులు హెలికాప్టర్ను పల్లె వెలుగు బస్సులా మార్చారంటూ విపక్ష పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. మరి ఈ గాలిమోటర్ రచ్చకు సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ స్టాప్ పెడతారా లేక ఇలాగే ఇష్యూ కంటిన్యూ అవుతుందా అనేది చూడాలి.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి: రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి

## పోలింగ్ పి.ఓ లు, ఏపిఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్జర్వర్ లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం

## కౌంటింగ్ సూపర్ వైజర్స్, అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఏప్రిల్ 17:** ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి పోలింగ్, కౌంటింగ్ అధికారులకు సూచించారు.

హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఓపిఓ లకు రెండో విడత ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ... పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనల పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో సజావుగా జరిగేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సాధారణమే అయినప్పటికీ అజాగ్రత్తగా ఉండవద్దని, ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఎవరి బాధ్యతలు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ మొదలు పోలింగ్ ముగిసే వరకు చేయాల్సిన ప్రక్రియను ఆయన వివరించారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్, బ్యాలెట్ బాక్స్ ఓపెన్, సీల్ తదితర అంశాలపై పూర్తి సుశిక్షితులై ఉండాలని తెలిపారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిబంధనల ప్రకారం జరగాలని, ఎలాంటి తప్పిదాలు లేకుండా కౌంటింగ్ సిబ్బంది పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలోని అన్ని విషయాలను సమగ్రంగా అవగాహన చేసుకోవాలని తెలిపారు.

శిక్షణలో భాగంగా పోలింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్స్, బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ చెక్ చేసుకోవడం, ఎన్నికల నియమ నిబంధనలు, బ్యాలెట్ బాక్సుల సీల్ విధానం, సంబంధిత ఫారాలు పూరించడం, ప్రిసైడింగ్ అధికారి అధికారాలు, విధులు, పోలింగ్ అధికారుల విధులు తదితరాలను మాస్టర్ ట్రైనర్స్ వివరించారు. అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులు, నియమ నిబంధనలను కౌంటింగ్ అధికారులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డా.సునంద రాణి, మాస్టర్ ట్రైనర్లు విజయలక్ష్మి (పి.ఓ యు.సి.డి), మమత (ఈ ఈ ఎలక్ట్రికల్), పోలింగ్ పిఓ లు, ఏపిఓ లు, మైక్రో అబ్జర్వర్, ఓపిఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్స్ లు, మైక్రో అబ్జర్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పేర్లను సవరించాలని ఆర్.పి.ఐ (ఎ) నాయకుల వినతి

## -మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 17:** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల ఆస్తిపన్ను రసీదులలో వారి పేర్లు ఇంటి పేర్లు తప్పులుగా ఉన్నాయని వాటి వలన ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని గతంలో రాతపూర్వకంగా ఇచ్చిన రసీదులలో ఎలాంటి పొరపాట్లు లేకుండేదని. ఇప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేసరికి వారి ఇంటి పేర్లు వారి యొక్క పేర్లు తప్పులుగా ఉన్నాయని వాటిని త ప్పులు లేకుండా సరిచేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో సింగరేణి గనిలో పదవి విరమణ పొంది వారి యొక్క ఆస్తులను అమ్ముకొని వెళ్లి పోయిన వారి పేర్లను తొలగించి కొనుగోలు చేసిన వారి పేర్లను మున్సిపల్ రికార్డులో నమోదు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పులిపాక శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్ ఎం. డి. రహమత్ ఖాన్, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గరిగే వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం. డి. యాకూబ్, కార్యదర్శి బొంగోని మైసయ్య, తుమ్మ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు మృతి






**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా**/సదాశివపేట:నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి అయిన ఘటన సదాశివపేట పరిధిలో జరిగింది వివరాలలోకి వెళితే గురువారం నాడు ఉదయం అందాజా ఏడు గంటల సమయంలో మృతుడు

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం రాంపూర్ గ్రామానికీ చెందిన బోదంపల్లి రాజయ్య (రైతు )తన టీవీఎస్ ఎక్సెల్ పై సదాశివపేట నుంచి బయలుదేరి తన గ్రామానికి వెళుతుండగా జాతీయ రహదారి 65 రోడ్డుపై ఆరూర్ గ్రామ శివారులో ఎవరెస్ట్ కంపెనీ ముందర రాగానే వెనుకనుండి అతివేగంగా అజాగ్రత్తగా వచ్చిన టీ ఎస్ 08యూ ఎచ్ 8699 అశోక్ లీలాండ్ మిని ట్రాక్ ని డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి వెనుక నుండి టక్కరివగా తీవ్ర గాయాలైన రాజయ్యను ఓ ప్రవేట్ ఆస్పత్రికి వెళ్లగా అక్కడ నుండి సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఉదయం 11 గంటలకు మృతి చెందాడు అని డాక్టర్లు తెలిపినారు, మృతుని కొడుకు వెంకటేశం ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ ఎం మహేష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భూభారతి చట్టం అమలు రైతులకు ఎంతో మేలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 16 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం అమలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల మార్కెట్యార్డులోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహశిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్.చట్టం ద్వారా హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్,ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ,ఇంటి స్థలాలకు,అబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్,అసైన్డ్, దేవాదాయ, వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు.భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్.చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని,సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు,ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని,రైతులకు పట్టాభూమి,లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతర ఆర్.ఓ. ఆర్.చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ,సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పళ్ళెం రాజలింగంను సన్మానించిన పుల్లెల గోపీచంద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 17:**క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యదర్శి, భారత్ బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ మంగళవారం అభినందించారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపీచంద్ బ్యాట్మింటన్ అకాడమీలో గోవాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను బ్యాట్ జాయింట్ సెక్రెటరీ యు వి ఎన్ బాబు, బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ కానూరు వంశీధర్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. 35 ప్లస్ క్యాటగిరి ఎస్ అప్పారావు బ్రాంచ్ మెడల్ సాధించాడు. 35 ప్లస్ క్యాటగిరి ఉమెన్స్ డబుల్స్ లో ప్రభిను సిల్వర్ మరియు మిక్స్ డ్ డబుల్స్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. 55 ప్లస్ క్యాటగిరిలో మిక్స్ డబుల్స్ లో ఏం కమలాకర్ రావు బ్రాంజ్ మెడల్ సాధించాడు. 60 ప్లస్ కేటగిరి మెన్ డబుల్స్ లో ఏవీఎస్ మూర్తి గోల్డ్ మెడల్ 60 ప్లస్ సింగిల్స్ లో సిల్వర్, మిక్స్ డబుల్స్ లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. 75 ప్లస్ క్యాటగిరి సింగిల్స్ లో సింగరేణి మాజీ కార్మికుడు పళ్ళెం రాజలింగం సిల్వర్ మరియు మెన్స్ డబుల్స్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ క్రీడా పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతొ పాటు పేరు ప్రఖ్యాతలు అందుతాయని మానసికంగానూ ఆరోగ్యంగానూ ఉంటారని తెలిపారు. గోవాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ లో మెడల్స్ సాధించి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను త్వరలో థాయిలాండ్ లో జరగనున్న ఇంటర్ నేషనల్ టోర్నమెంట్స్ లో పాల్గొననునట్లు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా క్రీడాకారులు శ్రమిస్తున్న తీరు అందరికి ఆదర్శం కావాలని అన్నారు. మాజీ కార్మికుడు పళ్ళెం రాజలింగం మాట్లాడుతూ సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహించే క్రమంలో పెదిహేను వందలకు పైగా బహుమతులు అందుకోవడం జరిగిందని, వందలాది గుర్తింపు పత్రాలు సాధించింది కోల్ ఇండియా స్థాయిలో క్రీడలో పాల్గొన్న విషయాలను తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం వివిధ దేశాల్లో ఆడే అవకాశాలు వచ్చిన పెన్షన్ డబ్బుల పై ఆధారపడే తన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు కారణంగా గతంలో వెళ్ళలేకపోయినట్లు తెలిపారు. 78 ఏళ్ల వయసులో క్రీడలో నేను సైతం అంటున్న మాజీ కార్మికుడు రాజలింగం ఆశయం సంకల్పం నెరవేరాలని విదేశీ గడ్డపై విజేతగా నిలవాలని కోరుతున్నారు సింగరేణి మాజీ కార్మికులు.

# సెహభాష్... పోలీస్...

హైదరాబాద్, ఏప్రిల్ 17,దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ గా నిలిచారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. ముఖ్యంగా పోలీసులపై భారత రాష్ట్ర సమితి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారిపోయారని ఆరోపిస్తున్నారు.. అయితే భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న ఆరోపణలకు సరైన కౌంటర్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకులకు.. ఇప్పుడు బలమైన ఆయుధం లభించింది. ఎందుకంటే దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ గా నిలిచారు.. ఇండియా జస్టిస్ రిపోర్ట్ -2025 నివేదిక ఈ వివరాలను వెల్లడించింది.. ఆ నివేదిక ప్రకారం తెలంగాణ పోలీసులు న్యాయ వ్యవస్థలో రెండవ స్థానం, న్యాయ సంబంధిత సేవలలో దేశంలోనే మూడో స్థానంలో నిలిచారు. న్యాయ సహాయం, జైళ్ల నిర్వహణను కలిపి చూస్తే జాతీయ స్థాయిలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. కెపాసిటీ, పోలీసింగ్ వంటి అంశాలలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక 2, 3 స్థానంలో నిలిచాయి. మొత్తంగా చూసుకుంటే న్యాయవ్యవస్థలు, పోలీసు వంటి విభాగాలలో దక్షిణాది రాష్ట్రాలు మిగతా ప్రాంతాల కంటే మెరుగ్గా ఉన్నాయి.. ఈ జాబితాలో కర్ణాటక ఫస్ట్ ప్లేస్ లో ఉంది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలున్నాయి. న్యాయ సహాయం, పోలీసు, న్యాయ వ్యవస్థ, జైళ్ల నిర్వహణ ఈ నాలుగు అంశాల ఆధారంగా దేశంలోనే పెద్ద, మధ్యస్థాయిలో రాష్ట్రాలను అధ్యయనం చేశారు. అనే ఆధారంగా నివేదిక రూపొందించారు.

# రాజన్న భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ అభివృద్ధికి చర్యలు.

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్.

**శృంగేరి పీఠం అనుమతులు తీసుకొని, జూన్ నుంచి ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తాం.**

**వేములవాడ రాజన్నను దర్శించుకుని పత్రికా సమావేశం నిర్వహించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న భక్తులకు అసౌకర్యాలు కలగకుండా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం రోజున వేములవాడలో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈవో వినోద్ రెడ్డి తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం మీడియాతో దేవాదాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి 38 కోట్లు ప్రకటించారని అన్నారు. ఆగమశాస్త్రం, వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.




దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తీర్ణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం76 కోట్లు, అన్నదాన సత్రానికి 35 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు.

అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేశామని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. రాబోయే నెలలో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలు ఎక్కడ ఆటంకం కలగదని, ఆగమశాస్త్రం ప్రకారం పూజలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తొలగించేందుకు భక్తులకు స్వామి దర్శన వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.

రాజన్న భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..

ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు. ఆలయ ఆవరణలో కళ్యాణమండపం, అభిషేక మంటపం, కోడెకట్టుట, క్యూలైన్ తదితర అర్జీత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో స్థపతి వల్లి నాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈ వో వినోద్ రెడ్డి, ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, ఆర్ అండ్ బి సి ఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ సి బి లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకటరమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్, ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ పై సిబ్బందికి శిక్షణ తరగతులు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ వినియోగం గురించి జిల్లా పోలీసు స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, రెండవ రోజు శిక్షణలో భాగంగా గురువారం నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేకంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ డివైస్ ల వినియోగం గురించి ఎలాంటి సందేహాలున్న ఈ శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ల పై నైపుణ్యత కలిగి తమ,తమ పోలీసు స్టేషన్ లలో నమోదు అవుతున్న వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలు, సస్పెక్ట్ చెక్ మరియు గుర్తు తెలియని మృతదేహాలను పింగర్ ప్రింట్స్ సేకరించి, కేసుల చేదనకు కృషి చేయాలని ఎస్పీ గారు సిబ్బందికి సూచించారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తమ విధులలో పూర్తి నిబద్దతితో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమన తమ విధుల పట్ల శ్రద్ధవహించి, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు,అనంతరం ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావ్, సబ్-ఇన్స్పెక్టర్ పింకీ కుమారి మరియు సిబ్బంది సేవలు అభినందనీయమని, జిల్లాలో ఎన్నో ఆస్తి సంబధిత నేరాలను, గుర్తు తెలియని మృతదేహాలను పింగర్ ప్రింట్స్ ఆధారంగా గుర్తించడం జరిగిందిని, వీరి సేవలను అభినందించారు,ఈ రెండు రోజుల శిక్షణ తరగతులలో ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావ్, సబ్-ఇన్స్పెక్టర్ పింకీ కుమారి, జయసింహ పిసి ప్యాకల్టీ గా సిబ్బందికి ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ నైపుణ్యత పై శిక్షణను ఇవ్వడం జరిగింది.




# సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద జగ్గారెడ్డి ధర్నా..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన ధర్నాలో భారీగా పాల్గొన్న సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.రాహుల్ గాంధీ ది క్షమించే గుణం.. మోడీ, అమిత్ షా లది కుట్ర గుణంపాము కరవడానికి వస్తే దాన్ని సముదాయించి అడవిలోకి వదిలే గుణం రాహుల్ గాంధీది,అదే మోడీ, అమిత్ షా లు అయితే పామును పట్టుకుని కొట్టి చంపుతారు అదీ రాహుల్ గాంధీ కి మోడీ, అమిత్ షా లకు ఉన్న తేడా..ఆర్ఎస్ఎస్ నాయకులను నేను ప్రశ్నిస్తున్న బీజేపీనీ అధికారంలోకి తెచ్చిన అద్వానీ నీ ప్రధాన మంత్రి నీ ఎందుకు చేయలేదు..అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గారు మన్మోహన్ సింగ్ గారిని పది సంవత్సరాలు ప్రధాన మంత్రి నీ చేశారు మోడీ, అమిత్ షా లు ఎక్కడా? సోనియా గాంధీ గారు, రాహుల్ గాంధీ గారెక్కడ,సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గార్లకు మోడీ, అమిత్ షా లకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంది.నెహ్రూ పుట్టిన , పెరిగిన ఇళ్లను చూపిస్తూ బీజేపీ నేతలపై ఫైర్ అయిన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.. నేషనల్ హెరాల్డ్ విషయం లో బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు నేను ఒకటే సమాధానం చెప్తున్నా రాహుల్ గాంధీ ముత్తాత మోతీలాల్ నెహ్రూ ఇంటి దర్వాజలు, కిటికీ లు స్థంబాల విలువ చేయవు మీరు చేసే అవినీతి ఆరోపణలు,నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోడీ, అమిత్ షా లు పుట్టనెలేదు,స్వాతంత్ర్య ఉద్యమం లో బీజేపీ నేతల పాత్ర ఎంది స్వాతంత్ర్య సమరాన్ని ఉదృతం చేసేందుకు , ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్..




# ప్రతి పంటకు 500 బోనస్ ఇవ్వాలి : సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా**/సంగారెడ్డి నియోజకవర్గం లోని కంది, ఇంద్రకరణ్, నాగపూర్ గ్రామాల్లో పి ఏ సీ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి (రబి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీజీ ఐ ఐ సీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు,కొనుగోలు కేంద్రాల ద్వారా దళారులకు ఎక్కడ తావు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా 500 రూపాయలు ఇస్తామని ప్రకటించింది... ప్రకటించిన విధంగానే దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు డిమాండ్ చేశారు,కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులకు సైతం రైతు భరోసా పథకాన్ని వర్తింపజేసి ఎకరానికి 7,500 చొప్పున ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించిందని ప్రకటించిన విధంగానే వెంటనే కౌలు రైతులకు భరోసా అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఊరించి ఉసూరుమనిపించింది,ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లు ప్రభాకర్ రెడ్డి, గోపాల్, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ ,అధికారులు పాల్గొన్నారు.

# బిఅర్ఎస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సమావేశం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/**సంగారెడ్డి:బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు,సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలకు కేసీఆర్ బహిరంగ సభకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కేసీఆర్ బహిరంగ సభ సమయాన్ని వివరరిం గ్రామ మండల స్థాయిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లు అంటించాలని కోరారు,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ దిశానిర్దేశం చేస్తారని తెలిపారు,కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

# కోదాడ న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడికి నిరసనగా లక్షెట్టిపేట బార్అసోసియేషన్ కోర్ట్ విధులను బహిష్కరణ

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 16 :** కోదాడ న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడికి నిరసనగా లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ గురువారం రోజున కోర్ట్ విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ... న్యాయవాడులపై జరుగుతున్న దాడులు రోజు రోజుకు పెరుగుతుండగా ప్రభుత్వాలు అలసత్వం చూపుతున్నాయని ప్రభుత్వాలు వెంటనే న్యాయవాద రక్షణ చట్టాన్ని తెచ్చి అమలుపరచాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న,జనరల్ సెక్రటరీ ఎస్ ప్రదీప్ కుమార్ ఉపాధ్యక్షుడు నలిని కాంత్ కోశాధికారి సుమన్ చక్రవర్తి,లైబ్రరీ సెక్రటరీ షెఫీఖ్, స్పోర్ట్స్ సెక్రెటరీ బనావత్ సంతోష్ లేడీ రెప్రెసెంటేటివ్ జీ పద్మ, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రహేమతుల్లా,రెడ్డిమల్ల ప్రకాశం,సదాశివ,సీనియర్ న్యాయవాదులు భూమరెడ్డి,గడికొప్పుల కిరణ్,కారుకూరి సురేందర్ అక్కల శ్రీధర్,న్యాయవాదులు తాజోద్దీన్ రుమాన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణంలో ప్రైవేట్ లాడ్జిలలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ లాడ్జిలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లాడ్జిలకు వచ్చే యాత్రికుల వద్ద సరి అయిన గుర్తింపు కార్డులు తీసుకోవాలని, లాడ్జిలలో బస చేసే వారికి సంబంధించిన అన్ని వివరాలు రిజిస్టర్ లలో నమోదు చేయాలని ఆయన లాడ్జి యజమానులకు సూచించారు.

# హనుమాజీపేట కు చెందిన ఆటో కార్మికుడు వడ దెబ్బతో మృతి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు వడ దెబ్బతో మృతి చెందిన సంఘటన గురువారం రోజు చోటు చేసుకుంది. హనుమాజీపేట గ్రామానికి చెందిన శంకరయ్య (46) అనే వ్యక్తి స్థానికంగా ఉంటూ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం రోజున శంకరయ్య కుటుంబ సభ్యులతో కలిసి పలు పుణ్యక్షేత్రాలకు వెళ్లి అస్వస్థతకు గురి అయ్యి ఇంటికి చేరుకున్నాడు. అయితే గురువారం రోజు ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి శంకరయ్య నిర్జీవంగా పడి ఉండడాన్ని చూసి ఆందోళన చెందారు. వెంటనే శంకరయ్యను స్థానిక వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే శంకరయ్య వడదెబ్బతో మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ మృతదేహాన్ని హనుమాజీపేట లోని స్వ గృహానికి తరలించారు. మృతుడు గతంలో గల్ఫ్ వెళ్లి అనేక సంవత్సరాలు కష్టాలు అనుభవించి, ఎడారి దేశాల్లో చేసేదేమీ లేక, సొంత గ్రామానికి తిరిగి వచ్చి ఆటో నడుపుతూ, వచ్చినటువంటి డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటు కుటుంబంతో సంతోషంగా ఉంటున్నాడు. ప్రస్తుతము అర్ధాంతరంగా శంకరయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే అందరితో ఎంతో కలివిడిగా ఉండే ఆటో కార్మికుడు శంకరయ్య మృతితో హనుమాజీపేట గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# సమస్యల వలయంగా మణికొండ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 17 ఏప్రిల్ 2025**గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కలసి కట్టుగా ప్రజాభిప్రాయ సేకరణ గావిస్తూ గురువారం రోజున లాలమ్మ గార్డెన్స్ రోడ్డు నంబర్ 3 కి వెళ్ళడం జరిగిన దరిమిలా ఇండ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాలలో పాములు ఉన్నాయని స్థానికులు భయ బ్రాంతులతో పిర్యాదు చేసినారు. తదుపరి శ్రీరామ్ నగర్ వీధి నెంబర్ 4 సందర్శించడం, మొదట్లోనే కుప్పి తోట్టిగా పరిణీత చెందినట్లు చెత్త చెదారంతో వీధి మొత్తం ఉన్నదనీ మరియు ఎప్పుడో కాలనీ మొదట్లో చిన్నపాటి పైప్ లైన్ డ్రైనేజి వేయడం జరిగినదనీ అట్టి డ్రైనేజి లైన్ ప్రస్తుత తరుణంలో సరిపోవడం లేదని ఎన్నిసార్లు పిర్యాదు చేసినను పట్టీ పరువా లేకుండా అధికారులు వ్యవహరిస్తూ డ్రైనేజి పైప్ లైన్ మార్చకుండా పైపెచ్చు రోడ్డు వేయడం దురదృష్టమని వాపోయారు. ప్రధాన సమస్యలో భాగంగా వీధి దీపాలు సరిగా వెలుగడం లేదనీ, ఒకవేళ బల్బులు మార్చినను వారం లోపాలనే మాడిపోతున్నావని, పవర్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉన్నదని వాపోతూ అందువలన ఇంటిలోని విలువైన పరికరాలు దెబ్బ తింటున్నవని పలువురు పిర్యాదు చేయడం జరిగినది, ఇంటి ముందు వివిధ రకాల కేబుల్ వైరులతో ముడి పడి ఉన్నవని, చెట్టులేమో ట్రిమ్మింగ్ చేయనందున సమస్యలు ఇబ్బడి ముబ్బడి అవుతున్నాయని బాధతో అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మణికొండ మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చడానికి ఆస్తి పన్ను జి.ఎచ్.ఏం.సి కంటే రెండు మూడంతలు పెంచడంపై ఉన్న శ్రద్ధ అధికారులకు ప్రజల బాగోగులపై లేదని తీవ్ర అసంతృప్తితో అభిప్రాయాన్ని వెళ్లగక్కారు. కుక్కల మయమైన వీధి దారుల గుండా వెళ్ళడం పిల్లలకు పెద్దలకు గగన మైనథని వాపోయారు. మంచి నీటి సరఫరా వేళా పాలా లేకుండా లైన్ మెన్ ల ఇష్టా రాజ్యంగా సాగు తున్నదని స్తానిక ప్రజలు అసంతృప్తిని వెళ్ళ బుచ్చుతూ రోడ్డు నంబర్ 3 లో నీటి సరఫరా సమయంలో లీకేజీ వస్తున్నదని తెలిపినను అధికారులు అశ్రద్ధ చేస్తున్నట్లు తేలియ పరచినారు. ప్రజలందరూ ముక్త కంఠంతో తెలియ జేసిన విషయం ఏమనగా అధికారుల అశ్రద్ధ వలన రేణుకా ఎల్లమ్మ గుడికి ఎదురుగా వైన్ షాప్ మరియు ఇటు వైపు బార్ అండ్ రెస్టారెంట్ మధ్యలో హెూటల్ కు అనుమతి ఇవ్వడంతో అట్టి కూడలి సాయంత్రం కాగానే కిక్కిరిసిన వాహనాలతో వెళ్ళడానికి స్థలం సరిపోక ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని తెలియ పరుస్తున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్ట మీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు, ఉపేంద్రర్నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, హరి, యాలాల కిరణ్, భాను చందర్, బొడ్డు శ్రీధర్, రాజు, బాలాజీ తదితరులు తెలియ చేయడమైనది.

# పోషణ లోపాలను అరికట్టాలి

## పోషణ పక్షం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గర్భస్థ శిశువు నుంచి పోషకాహార లోపం రాకుండా చూసుకోవాలి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17, ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, చౌటకూర్ మండలం శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పోషణ పక్షం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరిక్రాంతిముఖ్యఅతిథిగా, తన కుమార్తెతో పాల్గొన్నారు, వివిధ పోషకాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి,ఈకార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు కిశోర బాలలకు పోషణ లోపం అరికట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు, గర్భస్థ శిశువునుండే ఎలాంటి పోషకాహార లోపాలు లేకుండా చూడాలన్నారు, గర్భం దాల్చిన మొదటి రోజు నుండే రెండు సంవత్సరాల వరకు అంటే వెయ్యి రోజులు మంచి పౌష్టికాహారం తీసుకొని పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, పిల్లలకు బయట దొరికే జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలన్నారు అంగన్వాడీ సెంటర్లో ఒత్తిడితగ్గించేందుకు వ్యాయామాలు యోగాలు కూడా నేర్పించాలన్నారు, పౌష్టికాహారం గురించి తల్లికి కుటుంబ సభ్యులకు పౌష్టికాహార ముఖ్య ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలన్నారు, ప్రతి నెలలో రెండవ శుక్రవారం నాలుగోవ శుక్రవారం తల్లికి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ కల్పించాలన్నారు తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డలు సైతం చాలా ఆరోగ్యంగా ఉంటారని ఈసందర్భంగాతెలియజేశారు, కొంతమందిలో రక్తహీనత కలిగి ఉంటుందని దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రక్తహీనత రాకుండా ఉండాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు, మంచి పౌష్టికాహారం తీసుకున్న తల్లిదండ్రుల పిల్లల్లో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు, 9 నెలలు ఖచ్చితంగా తల్లి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు, పౌష్టిక ఆహారం అంటే ఖరీదైన దుకాణంలో దొరికే వస్తువులు కాదని మన ఇంటి ఆవరణలో ఉండే ఆకుకూరలు పండ్లు కూరగాయలు సాంప్రదాయ చిరుధాన్యాలుతీసుకోవాలన్నారు, రక్తహీనత ఉంటే డాక్టర్ సహాయంతో ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు, ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లల్ని తక్కువ బరువు తక్కువ ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి ఆయా సమస్యల్ని పరిష్కరించాలన్నారు, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ కిట్లను ఏర్పాటు చేయడం జరిగిందిని దానిని పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు చూపించాలని అన్నారు, జిల్లాలో తీవ్ర పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి, జిల్లాలో పౌష్టికాహార లోపాన్ని జీరో స్థాయికి తీసుకురావాలన్నారు అనంతరం పిల్లలు గర్భిణీ స్త్రీలు, తల్లీతండ్రులు, సిబ్బందితో కలసి పోషణ లోపం అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు,ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతలు చేశారు,ఆరు నెలలు పుర్తయిన పిల్లలకు అన్న ప్రసరణ కార్యక్రమం కూడ జరిపించారు, ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ లలిత కుమారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని వసంతకుమారి, డీఈవో వెంకటేశ్వర్లు, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆర్డీఓ పాండు, సిడిపిఓలు, సంబంధిత అధికారులు మహిళలు పాల్గొన్నారు....



# పేదోడికి కట్టించిన డబుల్ బెడ్ రూమ్ లో మేకలకు మేత



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17, ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల గ్రామ పంచాయతీ దగ్గరలో ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం కట్టించి, ఎవరికి ఇవ్వకుండా వదిలేసింది, అప్పటినుండి ఇప్పటివరకు నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అర్హులైన పేదలకు ఇవ్వకుండా, మౌనం వహిస్తుండడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ పిచ్చి మొక్కలు ముళ్ళపదలతో నిండిపోయి ఉండడంతోపశువులకాపరులు ఆ ఇండ్లచుట్టూమేకలను మేపుకుంటున్నారు, మండలంలోని లోకల్ పార్టీ నాయకులు ఒకరికొకరు పోటీగా పైరవీలు చేస్తూ మా కార్యకర్తలకు అంటే మా కార్యకర్తలు అని కాలయాపన చేస్తూ నిరుపేదలైన అర్హులకు ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందకుండా చేస్తున్నారు , కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవ తీసుకొని పుల్కల్ మండల గ్రామపంచాయతీ పరిధిలో గల ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని ప్రజలు అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు...

# ఐసీడీఎస్ అధ్వర్యలో సామూహిక శ్రీమంతలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట: పోషణ పక్షంలో భాగంగా సదాశివపేట లోని మహిళ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన నిర్వచించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు, బాలింతలకు,పోషకాహార పదార్థాల వివిధ రకాల వంటకాలు,బలమృతం, ఆకుకూరలతో కూడిన పదార్థాలు,ప్రదర్శించటం జరిగింది,అనంతరం టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి పుట్టే శిశువు కుడా ఆరోగ్యంగా బలంగా జన్మిస్తారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో, సీడీసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు సిద్దన్న,మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి లలితకుమారి, సదాశివపేట సీడీపీవో చంద్రకళ, సుపర్వైజర్లు, టీచర్లు,పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి

## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డిమాండ్

## ఈడీ కార్యాలయం ముందు భారీ ధర్నా




**ఉప్పల్ ప్రజబలం ప్రతనిది :** హైదరాబాద్, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమంగా ఈడి కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గారి పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లోని ఈడి కార్యాలయాన్ని ముట్టడించారు.

ఉప్పల్ నియోజకవర్గం నుంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టడికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేశారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.

బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్కు పాల్పడుతోందని విమర్శించారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17** శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట లో అపర భద్రాద్రిగా పిలిచే ఈ క్షేత్రంలో 2025 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల ఏప్రిల్ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు 13 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ 13 రోజులు కార్యక్రమాల్లో వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషం. ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు, పెద్ద రథం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ ధర్మకర్తల మండలి తరపున అన్ని ఏర్పాట్లు చేసాం. ధర్మకర్తల మండలి దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ధర్మకర్తల కమిటీకి సహకరించి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ రెవెన్యూ, మున్సిపల్, హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్ డబ్ల్యు ఎస్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వాలంటరీలకు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మండల ప్రజలకు దేవస్థానం యొక్క అధికారుల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు మా ధర్మకర్తల మండలి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇంగిలి రామారావు ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మలేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## వెల్లగనూర్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు కావాలని రీజినల్ మేనేజర్ ను కలిసిన గ్రామం ప్రజలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం లోని వెల్గనూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కావాలని ఆదిలాబాద్ లో రీజినల్ మేనేజర్ డి ప్రభుదాస్ ను కలసిన గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ బండారి మల్లేష్,మాజీ సర్పంచ్ లు బిళ్ళకూరి శంకరయ్య,లింగాల తిరుపతి, కొప్పుల మల్లేష్,బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ లు కంద్రపు లక్ష్మణ్,చుంచు శ్రీనివాస్,మెంగేని సత్తయ్య,రైతు సంగం నాయకులు గూడ తిరుపతి, గుర్రాల ఐలయ్య,కల్సిన వారిలో ఉన్నారు..

# బీటీ రోడ్డుకు శంకుస్థాపన

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17, ( ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని అందోల్ మండల పరిధిలోగల నాదులాపూర్ నుండి కోడేకల్ కు, బీటీ రోడ్డు వేయడం కొరకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాదులాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,దప్పు తుకారాం, మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని, ప్రతి పల్లెను అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఈ బీటి రోడ్డుకు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి, ప్రజలకు ఎన్నో ఉపాధి పతాకాలను ప్రవేశపెడుతూ, అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ, ఆర్థికంగానిలదొక్కుకోవడానికి, ఎంతగానో ఉపకరిస్తూ వస్తుందని, అందులో భాగంగా ప్రతి పల్లెకు బీటీ రోడ్లను కూడా వేయడం జరుగుతుందని, అదేవిధంగా నాదులాపూర్ నుండి కోడేకల్ వరకు బీటీ రోడ్డును వేస్తున్నందుకు ప్రజల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలుతెలియజేస్తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు డి తుకారం, పార్టీ యువజన నాయకులు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు జయపాల్, శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య, మల్లేశం, వీరప్ప,నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

# మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17** జమ్మికుంట పాత వ్యవసాయం మార్కెట్ ఆవరణంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం. చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పండించిన పంటకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వచ్చాక ఇచ్చిన హామీలు మర్చిపోయి ఒక సన్న రకం వడ్లకు మాత్రమే 500 ఇస్తా అనడం కాంగ్రెస్ కు రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు.కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాలు ప్రతి గ్రామానికి తాగునీరు సాగునీరు, 24 గంటల ఉచిత కరెంటు అందించి రైతే రాజు చేయాలనే నినాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసి పని చేసిందని గుర్తు చేశారు. గతంలో 4.5 లక్షల కోట్లు, రైతుల కోసం ఖర్చు చేసి రైతుబంధుకు 73 వేల కోట్లు, రైతు రుణమాఫీకి 29,000 కోట్లు, విద్యుత్ సబ్సిడీకి 65 వేల కోట్లు, విద్యుత్ సబ్సిడీకి 65 వేల కోట్లు, విద్యుత్ ఏర్పాటుకు 32 వేల కోట్లు, మిషన్ కాకతీయ కాళేశ్వరం వంటి ప్రాజెక్టులకు 2.71 లక్షల కోట్లు అందించి రైతులకు నీటి ఇబ్బంది లేకుండా చేయాలనే లక్ష్యంతో పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్లర్లను హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, జమ్మికుంట తహసీల్దార్ రమేష్, మార్కెట్ సెక్రటరీ ఆర్ మల్లేష్, అగ్రికల్చర్ ఆఫీసర్, హమాలీ అధ్యక్షుడు రాజేశ్వర్రావు, మార్కెట్ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17** పేద కుటుంబంలో ఉండి పరిస్థితులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు 76 లక్షల విలువచేసే చెక్కులను లబ్దిదారులకు స్వయంగా ప్రణవ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని,వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిననాటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్దిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి ఎస్ ఓ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లాస్య.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని దుంపేట లాస్య ఇటీవల జరిగిన జాతీయస్థాయి ఇండియన్ నేషనల్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యక్షతన అభినందించి(ల్యాప్ టాప్, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్) అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి దుంపేట లాస్య ను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం అన్నపూర్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ రాంబాబు, అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిన్ విజయ్ కుమార్, రవీందర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం భూ భారతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 17:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు.

గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం పై తహసీల్దార్లు, జిల్లా రెవెన్యూ అధికారులకు అవగాహన కల్పించేందుకు అదనపు కలెక్టరు విదయేందరర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టరు గౌతం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆర్ఓఆర్ చట్టంలోని అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివి పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. 1989 ఆర్ఓ ఆర్ చట్టం లోని అంశాలు భూభారతి లోని అంశాలు కొంత వరకు సిమిలర్ గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణీలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు.ఈ అధికారాలతో రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రతిది ఆన్ లైన్ ద్వారా డిజిటల్ రికార్డులను నిర్వహించాలని కలెక్టరు అధికారులకు సూచించారు.రెవెన్యూ అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చే వరకు ప్రొసిడింగ్స్ ద్వారా మాన్యువల్ గా నిర్వహించాలని, నూతన మార్గదర్శకాలతో సమ్మతించడం, తిరస్కరించడం చేయలని కలెక్టరు స్పష్టం చేసారు. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంతే కాకుండా భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని కలెక్టరు సూచించారు. ఈ నెల 19 నుండి జిల్లాలో అవగాహన సదస్సులు ఉంటాయని ఈ సదస్సుల ద్వారా భూభారతి చట్టం పై ప్రజలకు, రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, డిప్యూటి కలెక్టరు వంశీ మోహన్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణపై పోలీసులు ఉక్కు పాదం మోపాలి.

## వేములవాడ లో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, బి ఆర్ ఎస్ వి, నాయకుడు పోతు అనిల్ కుమార్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలో బి ఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలో గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, దానికి గత ఆరు నెలల లో జరిగిన హత్యలే నిదర్శనమని, వేములవాడ పట్టణంలో కొంతమంది యువత చెడు మార్గాల్లో వెళ్తూ, గంజాయి సేవిస్తూ, గంజాయి అమ్ముతూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, పోలీస్ శాఖ గంజాయి పై అవగాహన సదస్సులు నిర్వహించాలని, వేములవాడ లో పెరుగుతున్న హత్యలపై పటిష్టవంతమైన పోలీస్ వ్యవస్థను జిల్లా ఎస్పీ ఏర్పాటు చేయాలని, వేములవాడ పట్టణంలో ప్రతి వార్డుల వారీగా పోలీసులు సోదాలు నిర్వహించాలని, వేములవాడలో కొన్ని ప్రాంతాలపై పోలీసుల నిఘా పెంచాలని, పాన్ షాప్ లలో నిఘా పెంచాలని, వేములవాడ పట్టణంలో వరుస హత్యలతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు, మీ పిల్లల రోజువారి అలవాట్లపై, దృష్టి పెట్టాలని, పిల్లలలో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే మందలించాలని, గంజాయి నియంత్రణకు మా వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# జిల్లా న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు.



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి** కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీ అయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, ఎసిబి జడ్జి కుమార్ వివేక్, ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారి లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం లో ముగ్గురు న్యాయమూర్తులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెలు తున్న జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ఎంతో గుర్తింపు ఉందని, ఇక్కడ వృత్తిపరంగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, తనకు సహకరించిన విధంగానే ఇతర న్యాయమూర్తులకు కూడా కేసుల పరిష్కారాలలో పూర్తి సహకారాన్ని అందించాలని ఆమె న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు డీ మల్లయ్య, పి సజన్ కుమార్, కే సంజీవరెడ్డి, కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణ,కుసుంబ కృష్ణ రావు సిహెచ్ రమేశ్ లు బదిలీ అయిన న్యాయమూర్తులు అందించిన సేవల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేష్ నీరజ, శ్రీలేఖ,వాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్, మెజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ఆరెల్లి రాములు,కుమార్, గౌరు రాజిరెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు చందా రమేష్ సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీధర్,కోశాధికారి ముద్దసాని సంపత్,మ హిళా ప్రతినిధి రజిని ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల తలరాతలు మార్చే బి ఆర్ఎస్ రజితోత్సవ సభ.

### చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన చల్మెడ.

### ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఈనెల 27వ తేదీన తలపెట్టిన చలో వరంగల్, ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం రోజున వేములవాడ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ని ఆవిష్కరించి, బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరుగుతున్నందున బహిరంగ సభకు నియోజకవర్గము నుండి భారీ సంఖ్యలు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు రైతులు, ప్రజలు, మహిళా సోదరీమణులు, భారీ సంఖ్యలో ఇట్టి బహిరంగ సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వేములవాడ పట్టణ కార్యదర్శి క్రాంతి కుమార్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, సిరిగిరి చందు, నాయకులు రామతీర్థపు రాజు, నీలం శేఖర్, కొండ కనకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మేకల రవి, మంతెన సంతోష్, ఈర్లపల్లి రాజు, గోపు పరశురాములు, కృపాల్, ఇస్మాయిల్, కమలాకర్ రెడ్డి, పోతు అనిల్, పర్వేజ్, పట్టణ వార్డు ఇన్చార్జులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నజీర్ హైమద్ మాట్లాడుతూ కార్మికులు ఎండాకాలంలో ఎండ తీవ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండ తీవ్రతకు గు రికాకుండా కొన్ని సలహాలు, సూచనలు చెప్పారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎండ ఎక్కువగా ఉన్న రోజులలో గొడుగు తప్పనిసరి వాడాలని, దూదితో నేయబడిన తెలుపు లేదా లేత రంగు గల పలుచటి వస్త్రాలను ధరించాలని, నెత్తిపై టోపీ లేదా రుమాల్ పెట్టుకోవాలని, ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా సేవించాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు వైరైటేషన్ ద్రవం త్రాగవచ్చును అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగుమంటి ఎల్లారెడ్డి, సిపిఎం నాయకులు ముక్తికాంతం, అశోక్, మల్లారం ప్రశాంత్, ఏఐ టి యు సి నాయకులు కదారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/**మునిపల్లి:గురువారం నాడు ఉదయం 9.30 గంటల సమయంలో జహీరాబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపునకు ఒక మారుతి సుజుకి కార్ (టీ ఎస్ 08 యూ ఎచ్ 8337 )గల దానిలో నలుగురు వ్యక్తులు ఎండు గంజాయిని రవాణా చేస్తున్నారు అని నమ్మదగిన సమాచారం రాగ, ఎస్సై ఏం రాజేష్ నాయక్, సిబ్బంది జి గోపాల్. హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు ఎండి. హనీఫ్, పాండు, సంతోష్, భవాని, సునీల్ లము కంకోల్ టోల్ ప్లాజా వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా, మారుతి సుజుకి కార్ రాగా అట్టి వెహికల్ ను పోలీస్ వారు ఆపి తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి ఉండగా, వారిని విచారించగా వారి పేర్లు వత్సల్ రామ్ శెట్టి, ఆకాష్, అజయ్ దేశ్ముఖ, సోహెల్ అని తెలిపినారు, ఇట్టి గాంజా ను బీదర్ లో ఇరానీ గల్లీలో కొనుగోలు చేసినామని తెలిపినారు, ఇట్టి విషయంలో మునిపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి,నేరస్తులపై కేసు నమోదు చేసి జైలుకు తరలించినది, కేసులో నేరస్తులను పట్టుకొనుటకు మరియు వారి నుండి 130 గ్రాముల గాంజాను స్వాధీన పడుచుకుంటకు ,చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్, అభినందించారు.



## తిరుపతిలో టీడీపీ, వైసీపీ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లు

తిరుపతిలో టీడీపీ, వైసీపీ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లు ఉద్రిక్తతను రేపాయి. గురువారం ఉదయం టీడీపీ ఎమ్మెల్యేలు టీటీడీ గోశాలకు చేరుకున్నారు. గోశాలలో ఆవుల పరిస్థితి సమీక్షించడానికి అక్కడికి వచ్చారు. అయితే కూటమి నేతల శాంతి ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. మరోవైపు, గోశాలకు బయల్దేరిన టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్ఆరు. దాంతో భూమన, వైకాపా నేతలు రోడ్డుపై బైఠాయించారు. భూమన సహా వైసీపీ నేతల ఇళ్ల దగ్గర పోలీసులు మోహరించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com